
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వార్తలు

బుధవారం 1 మే 2024 | 5



ఉమ్మడి మేనిఫెస్టో - 2024



ప్రజాగళం సూపర్‌హిట్!



టీడీపీ కూటమి మేనిఫెస్టో అదిరింది. అన్ని వర్గాలకు అండదండగా నిలుస్తూ నిలువెత్తు భరోసా నింపింది. ఇసుక దొరక్క ఇళ్లు కట్టుకోలేని పేదలకు ఉచిత ఇసుక విధానంతో ఊరటనిచ్చింది. పేదలకు ఊపిరిగా ఏటా రూ.25 లక్షల ఆరోగ్య బీమా ధీమానిచ్చింది. అతివలకు పెద్దపీట వేస్తూ ఎన్నో వరాలిచ్చింది. బడికి పంపే తల్లులకు ఆర్థిక సాయం, ఉచిత బస్సు ప్రయాణం, ఏటా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లతో వారికి అండగా నిలిచింది. ఏటా రైతులకు రూ.20 వేల ఆర్థిక సాయం ప్రకటనతో అన్నదాతల మోముపై చిరునవ్వులు చిందించేలా చేసింది. వివిధ సామాజికవర్గాలకు కార్పొరేషన్లు, సబ్‌ప్లాన్‌ల ప్రకటనతో మంచిరోజులు వచ్చేలా ఆశలు కల్పించింది. ఇలా మంగళవారం విడుదలైన టీడీపీ కూటమి మేనిఫెస్టో అన్ని వర్గాలకు ధైర్యం, ధీమా కల్పించడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

- టీడీపీ కూటమి 'ప్రజాగళం' మేనిఫెస్టోకు అనూహ్య స్పందన
- రైతులు, మహిళలు, యువత, పేదలు... అన్ని వర్గాలకు చోటు కల్పిస్తూ కీలక హామీలు
- ప్రతి మహిళకు నెలకు రూ.1500తో ఉమ్మడి తూర్పులో 32 లక్షల మందికి లబ్ధి
- ఏటా రైతులకు రూ.20 వేల సాయం హామీతో ఉమ్మడి జిల్లాలో వేలాదిమందికి ప్రయోజనం
- స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికీ ఏడాదికి రూ.15 వేలతో 21లక్షల మందికి లబ్ధి
- ఏటా మూడు గ్యాస్ సిలిండర్లతో 17.19 లక్షల కుటుంబాల్లో ఆనందం
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో 35 లక్షల మందికిపైగా మేలు
- పింఛన్లు రూ.4 వేలకు పెంపుతో ఉమ్మడి జిల్లాలో 7.68 లక్షల మందికి ధీమా
- రూ.25 లక్షల ఆరోగ్య బీమాతో 17.19 లక్షల కుటుంబాలకు ప్రయోజనం
- డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు రూ.10 లక్షలకు పెంపుతో ఉమ్మడి జిల్లాలో 27,659 గ్రూపుల్లో ఆనందం

- ఆంధ్రజ్యోతి/ కాకినాడ

ప్రజలకు ఆరోగ్య ధీమా.. రైతులకు సాయం

టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి రాగానే పేదలకు ఏటా రూ.25 లక్షల ఆరోగ్య బీమా కల్పిస్తామని మంగళవారం విడుదల చేసిన కూటమి మేనిఫెస్టో ప్రకటించింది. దీంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పేద వర్గాల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో 2011 జనాభా లెక్కల ప్రకారం 17.19 లక్షల కుటుంబాలున్నాయి. తాజా అంచనాల ప్రకారం ఈ కుటుంబాల సంఖ్య 25 లక్షలకుపైగానే ఉంటుంది. అయితే వీటిలో అనేక కుటుంబాలు కాయకష్టం చేసుకుని బతికే పేద కుటుంబాలే. ఇంట్లో పెద్దదిక్కుకు, లేదా కుటుంబ సభ్యులకు అనారోగ్యం సమస్య వస్తే లక్షల్లో ఖర్చులు భరించలేకపోతున్నారు. కూటమి ప్రభుత్వం అమలుచేయనున్న ఆరోగ్యబీమాతో లక్షల మందికి ప్రయోజనం కలగనుంది. అలాగే రైతులకు ఏటా రూ.20వేల ఆర్థిక సాయంపై అన్నదాతల్లో ఆనందం వ్యక్తమయ్యేలా చేస్తోంది. జిల్లాలో ఏటా ప్రకృతి వైపరీత్యాలతో పంట చేతికి వచ్చే దశలో నష్టపోయి అన్నదాతలు రోడ్డునపడుతున్నారు. పెట్టిన పెట్టుబడి నీళ్లపాలై అప్పులపాలవుతున్నారు. కూటమి రాగానే రూ.20 వేల సాయం రైతులకు భరోసా కల్పించనుంది. వాస్తవానికి జగన్ ప్రభుత్వం రైతుభరోసా కింద ఏటా రూ.7,500 మాత్రమే ఇస్తోంది. కూటమి ప్రభుత్వం రూ.20 వేలు ప్రకటించడంతో భారీ మేలు జరగనుంది.

తల్లులకు అండాదండా...

మహిళలకు నెలకు రూ.1500 చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని మేనిఫెస్టోలో కూటమి హామీ ఇచ్చింది. దీంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో దాదాపుగా 32 లక్షల మందికిపైగా ఆర్థికంగా ప్రయోజనం చేకూరనుంది. అలాగే ఏటా మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తామని హామీ ఇవ్వడంతో అనేక పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థికంగా కొండంత బరువు దిగనుంది. ఉమ్మడి జిల్లాలో 17.19 లక్షలకుపైగా కుటుంబాలున్నాయి. తద్వారా ఏడాదికి ఒక్కో కుటుంబానికి రూ.2,500 వరకు ఆర్థికంగా డబ్బులు ఆదా అవనున్నాయి. అలాగే స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15వేల వరకు అందిస్తామని మేనిఫెస్టోలో ప్రస్తావించారు. తద్వారా లక్షల మంది తల్లులకు మేలు జరగనుంది. వాస్తవానికి అమ్మఒడి పేరుతో జగన్ సర్కారు ఒక్కో కుటుంబంలో ఒక విద్యార్థికి మాత్రమే డబ్బులు ఖాతాల్లో జమచేసింది. కానీ కూటమి ప్రభుత్వం రాగానే ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి డబ్బులు ఇస్తామని ప్రకటించింది. వాస్తవానికి ఉమ్మడి జిల్లాలో 21 లక్షల మందికిపైగా విద్యార్థులు వివిధ ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో చదువుతున్నారు. కానీ వీరిలో భారీగా కోతవేసి జగన్ సర్కారు అందిస్తోంది. కానీ కూటమి మాత్రం షరతులు లేకుండా ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి ఆ కుటుంబంలో ఇస్తామని హామీ ఇచ్చింది. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య హామీ ఇవ్వడంతో మహిళల్లో ఆనందం వ్యక్తమవుతోంది. జగన్ ప్రభుత్వంలో ఆర్టీసీ ఛార్జీలతో జేబులు గుల్లవుతున్నాయి. కూటమి హామీతో ఉమ్మడి జిల్లాలో 32 లక్షల మంది మహిళలకు మేలు కలగనుంది.

కల నెరవేరినట్లే...

కోటిపల్లి-నర్సాపురం రైల్వేలైను పూర్తి జగన్ సర్కారు పాలనలో కలగా మారింది. కానీ కూటమి ఈ లైను పూర్తిచేస్తామని ఏకంగా మేనిఫెస్టోలో ప్రకటించడం విశేషం. వాస్తవానికి రాష్ట్రం మొత్తానికి సంబంధించిన అంశాలను పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోగా ప్రకటిస్తాయి. కానీ ఒక ప్రాంతానికి సంబంధించి చిరకాల వాంఛను నెరవేర్చుతామని ప్రకటించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. జగన్ ప్రభుత్వం అయిదేళ్లలో ఈ ప్రాజెక్టు కనీసం ముందుకు కదల్లేదు. నిజానికి 2014లో టీడీపీ వచ్చాకే పనుల్లో వేగం పెరిగింది. కానీ వైసీపీ వచ్చాక రాష్ట్రవాటాగా 25 శాతం నిధులు జగన్ సర్కారు ఇవ్వలేదు. గత బడ్జెట్‌లో కేంద్రం రూ.100 కోట్లు ప్రకటించింది.

అన్ని వర్గాలకు అండగా...

యువతకు 20 లక్షల ఉద్యోగాలతోపాటు నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3 వేలు ఇస్తామని మేనిఫెస్టోలో ప్రకటించడంతో ఉమ్మడి జిల్లాలో లక్షల మందికి మేలు కలగనుంది. అయిదేళ్లుగా డీఎస్సీతోపాటు ఇతర పోటీపరీక్షలకు పెద్దగా నోటిఫికేషన్ లేని నేపథ్యంలో కూటమి మేనిఫెస్టో వీరికి భవిష్యత్తుపై ధీమా పెంచింది. అలాగే పూర్ టు రిచ్ కింద పేదలను సంపన్నులు చేసే పీ4 పథకం ప్రకటించడంతో జిల్లాలో పేద కుటుంబాల్లో కొత్త ఆశలు చిగురించాయి. సౌభాగ్యపథకం కింద చిన్నతరహా, మధ్య అంకుర సంస్థలకు ప్రాజెక్టు వ్యయంతో గరిష్ఠంగా 10 లక్షల వరకు సబ్సిడీ ఇస్తామని ప్రకటించారు. దీంతో కొత్తగా వ్యాపారం చేయాలనుకునే వారికి తోడ్పాటు లభించనుంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మొత్తం 7.68 లక్షల మందికి నెలనెలా పింఛను అందుతోంది. ప్రస్తుతం వీరికి నెలకు జగన్ సర్కారు రూ.3వేలు చొప్పున అందిస్తోంది. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.4వేలకు పెంచుతామని ప్రకటించింది. దీంతో 7.68 లక్షల మందికి ఆర్థిక లబ్ధి భారీగా జరగనుంది. జిల్లాలో బీసీలు లక్షల్లో ఉన్నారు. వారికి సబ్‌ప్లాన్ ద్వారా లక్షన్నర కోట్లు ఖర్చుచేస్తామని ప్రకటించారు. దీంతో జిల్లాలో బీసీలకు ఆదరణ పథకం కింద పనిముట్లు, ఇతర ఆర్థిక లబ్ధి భారీగా జరగనుంది. దేవాలయల్లో పనిచేస్తే నాయీబ్రాహ్మణులకు నెలకు రూ.25వేల జీతం ప్రకటించడంతో వారిలో మేనిఫెస్టోపై హర్షాతిరేకాలు వ్యక్తమయ్యేలా చేస్తున్నాయి. ఇక గీత కార్మికులకు మద్యం షాపుల్లో పది శాతం కేటాయిస్తామనడంతో ఉమ్మడి జిల్లాలో అనేకమంది గీత కార్మికులకు మేలు జరగనుంది. వేట విరామ సమయంలో మత్స్యకారులకు రూ.20వేల సాయం, బోట్ల మరమ్మతులకు సాయం ప్రకటిస్తామనడంతో 85వేల మత్స్యకార కుటుంబాలకు లబ్ధి జరగనుంది. పైగా మత్స్యకారులు మొదటినుంచీ టీడీపీకి వెన్నుముకగా ఉంటున్నారు. ఈనేపథ్యంలో వారికి మేనిఫెస్టోలో పెద్దపీట వేశారు. డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు రూ.3 లక్షల నుంచి 10 లక్షలకు పెంచుతామని ప్రకటించారు. దీంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 27,659 డ్వాక్రా గ్రూపులకు ఆర్థికంగా మరింత పటిష్టత లభించే అవకాశం ఏర్పడింది. అలాగే కూటమి రాగానే సీపీఎస్ సమస్యకు పరిష్కారంతోపాటు మెరుగైన పీఆర్సీ ఇస్తామని ప్రకటించడంతో ఉద్యోగ సంఘాలు మేనిఫెస్టోపై హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

భారం తగ్గినట్లే...

జగన్ సర్కారు అయిదేళ్ల పాలనలో పేద, మధ్యతరగతి ప్రజలను పీడించేసింది. పన్నుల వాతలు, ఛార్జీలతో నడ్డివిరగ్గొట్టింది. టీడీపీ కూటమి అధికారంలోకి రాగానే చెత్తపన్ను రద్దు చేస్తామని ప్రకటించింది. దీంతో ఉమ్మడి జిల్లాలో దాదాపు 17.19 లక్షల కుటుంబాలు ఊపిరిపీల్చుకున్నాయి. ఇంటిపన్ను విషయంలోను హామీ ఇవ్వడంతో ఆర్థిక బాధలు తప్పే అవకాశం ఏర్పడింది. పేదలకు గ్రామాల్లో 3 సెంట్ల ఇంటి స్థలం ప్రకటనతో హర్షం వ్యక్తమైంది. కాపు సామాజికవర్గానికి రూ.15 వేల కోట్లతో సంక్షేమం చేపట్టనున్నట్టు ప్రకటించడంతో జిల్లాలో ఆ సామాజికవర్గం మేనిఫెస్టోకు జైకొట్టింది. ఆటో, ట్యాక్సీ లారీ, టిప్పర్ డ్రైవర్లకు ఏటా రూ.15 వేల సాయంతో ఆ వర్గాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి. అలాగే వలంటీర్లకు వేతనం రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచుతామని కూటమి ప్రకటించింది. దీంతో 28,300 మంది ఉమ్మడి జిల్లాలో ఉన్న వలంటీర్లకు ప్రయోజనం కలగనుంది.

మరెన్నో పథకాలు, సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు..

హిందూ దేవాలయాలు, సత్రాలు, ఆస్తుల పరిరక్షణకు హిందూ ఎండోమెంట్ ఏర్పాటు, ప్రైవేట్ ఆలయాల అర్చకులకు కనీసం వేతనం, అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, న్యాయవాదులకు నెలకు రూ.10 వేల స్టయిఫండ్, స్థానిక సంస్థల ప్రతినిధుల గౌరవం వేతనం పెంపు, నేరుగా పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులు, ఆక్వాకు రూ.1.5కే యూనిట్ విద్యుత్, 117 జీవో రద్దుచేసి మూతపడిన పాఠశాలలను పునరుద్ధరిస్తారు. ఉచిత ఇసుక విధానం తెస్తారు. ఎయిడెడ్, ప్రైవేట్ పీజీ విద్యార్థులకు కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ పునరుద్ధరిస్తారు. అన్నా క్యాంటీన్లు, డొక్కా సీతమ్మ క్యాంటీన్లు ఏర్పాటుచేస్తారు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ చేస్తారు. క్రిస్టియన్ మిషనరీల ఆస్తుల అభివృద్ధి బోర్డు, చర్చిల నిర్మాణం, జెరూసలెం యాత్రికుల సహాయం చేస్తారు. వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్, రాయితీతో సోలార్ పంపుసెట్లు, డ్రిప్ ఇరిగేషన్‌కు 90 శాతం సబ్సిడీ ఇస్తారు. తక్కువ జీతాలు వచ్చే అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు, కన్సాలిడేటెడ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలు వర్తింపు, పాడి రైతులకు పశువులు కొనుగోలు, దాణా, మందుల కొనుగోలుపై సబ్సిడీ, ఇన్సూరెన్స్ సౌకర్యం, గోకులాల ఏర్పాట్లు, గోపాలమిత్ర పునరుద్ధరణ, మేత కోసం బంజరు భూముల కేటాయింపు వంటి చర్యలు తీసుకుంటారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కోర్టుతీర్పు ప్రకారం గ్రాడ్యుటీ, ఆశావర్కల జీతాల పెంపు, మహిళా ఉద్యోగులకు హాస్టల్ వసతి వంటి పథకాలను అమలుచేస్తారు.

- ఆంధ్రజ్యోతి/ రాజమహేంద్రవరం

సంపద సృష్టితో మెరుగైన సంక్షేమ పథకాలు



సంపద సృష్టించి మెరుగైన సంక్షేమ పథకాలను అమలుచేసేలా కూటమి మేనిఫెస్టో ఉంది. అన్న క్యాంటీన్ల పునరుద్ధరణతో పేదల ఆకలి తీర్చవచ్చు. ఆడబిడ్డలకు రూ.లక్ష వరకు పెళ్లి కానుక అందిస్తామనడం శుభదాయకం. ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఔన్నత్యాన్ని కాపాడతామని స్పష్టం చేశారు.

- గంటి హరీష్‌మాధుర్, అమలాపురం లోక్‌సభ కూటమి అభ్యర్థి

పేద వర్గాలకు అండగా...



అన్ని వర్గాల ప్రజలతో పాటు పేదలకు మరింత మేలు చేకూర్చేలా మేనిఫెస్టో ఉంది. ప్రతి ఇంటికీ ఉచిత మంచినీటి కుళాయి అందిస్తాం. నాణ్యమైన విద్యుత్‌ను అందజేయడంతో పాటు చేనేతలు, నాయీబ్రాహ్మణులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తాం. రైతుకు ఏడాదికి రూ.20వేలు పెట్టుబడి అందిస్తారు.

- అయితాబత్తుల ఆనందరావు, కూటమి అభ్యర్థి, అమలాపురం

అన్ని వర్గాలకు మేలు చేకూరేలా...



దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఏ రాజకీయ పార్టీ కూడా ప్రకటించని విధంగా కూటమి మేనిఫెస్టో ఉంది. అన్ని వర్గాలకు మేలు జరుగుతంది. భూ హక్కు చట్టం రద్దుతో యజమానులకు మేలు చేకూరుతుంది. ఉచిత ఇసుక పథకంతో భవన నిర్మాణ రంగంలో ఉన్న వారందరికీ ఉపాధి కలగడంతో పాటు మధ్య తరగతి, పేద ప్రజలకు ఇళ్ల నిర్మాణం సులభతరమవుతుంది.

- దాట్ల బుచ్చిబాబు, కూటమి అభ్యర్థి, ముమ్మిడివరం

ప్రజా పాలన సాగించేందుకు వీలుగా...



రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజా పాలన సాగించేందుకు వీలుగా కూటమి మేనిఫెస్టో రూపుదిద్దుకుంది. యువత ఉపాధికి ప్రాధాన్యమిచ్చారు. అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాము. మహిళలు, రైతులు, బడుగులు, విద్యార్థులకు మేలు జరుగుతుంది. అందుకే ఇది ప్రజా ఆమోదం పొందింది.

- బండారు సత్యానందరావు, కూటమి అభ్యర్థి, కొత్తపేట

అందరి జీవితాల్లో వెలుగులు



వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన పథకాలను పునరుద్ధరిస్తాము. కార్మిక, ఉద్యోగ, నిరుద్యోగ, సామాన్య మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తుంది. పూర్ టూ రిచ్ కావడం గ్యారంటీ. ఈ పథకాలు అందరి జీవితాల్లో వెలుగులు నింపుతాయి.

- వేగుళ్ల జోగేశ్వరరావు, కూటమి అభ్యర్థి, మండపేట

ఈ మేనిఫెస్టోతో వైసీపీ అడ్రస్ గల్లంతు ఖాయం



కూటమి మేనిఫెస్టో రాష్ట్రం పురోగతివైపు పయనించేలా ఉంది. అన్ని వర్గాల వారు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ మేనిఫెస్టోతో రాష్ట్రంలో వైసీపీ అడ్రస్ గల్లంతు కావడం ఖాయం. అన్ని రంగాల్లో వైఫల్యం చెంది వ్యతిరేకత మూటగట్టుకున్న వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఓడించడం ఒక్కటే మిగిలింది.

- వాసంశెట్టి సుభాష్, కూటమి అభ్యర్థి, రామచంద్రపురం

అన్ని రంగాలపై దృష్టి సారించారు



అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా అందించాలన్న విషయం స్పష్టమైంది. యువత సంక్షేమం, కులాలు, ప్రాంతాలు, వర్గాలు, పారిశ్రామిక రంగం, పాడి పరిశ్రమ, విద్య, వైద్యం, ధరల నియంత్రణ, రైతన్నల అభివృద్ధి, సాగునీటి రంగం, కార్మిక రంగాలపై ప్రధానంగా దృష్టిసారించారు.

- గిడ్డి సత్యనారాయణ, కూటమి అభ్యర్థి, పి.గన్నవరం

సంక్షేమానికి భరోసా



మేనిఫెస్టో బ్రహ్మాండంగా ఉంది. అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుంది. ప్రజల అవసరాలు తీరుతాయి. అందరికీ డిజిటల్ హెల్త్ కార్డ్ అందిస్తాము. అభివృద్ధికి పెద్దపీట వేశారు. సంక్షేమానికి భరోసా ఇచ్చారు. మహిళలు, యువతకు ఎంతో మేలు చేకూరుస్తుంది.

- దేవ వరప్రసాద్, కూటమి అభ్యర్థి, రాజోలు

మహిళల్లో వెల్లివిరిసిన ఆనందం

గెద్దం సుధ, సర్పంచ్, ఆత్రేయపురం



ప్రజాగళం మేనిఫెస్టోతో మహిళల్లో ఆనందం వెల్లివిరిసింది. సూపర్ సిక్స్ పథకాలు ఆకట్టుకుంటున్నాయి. చంద్రన్న పాలన కోసం ఎదురు చూస్తున్నాము.

నేతన్నలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్

కొండా సత్యనారాయణరాజు, చేనేత కార్మికుడు, బండారులంక



కుల వృత్తులకు ఆదరణ కల్పిస్తామనడం శుభపరిణామం. చేనేత కార్మికులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని ప్రకటించారు. ఏడాదికి రూ.24వేలు చొప్పున ప్రతి చేనేత కుటుంబానికి అందిస్తామన్నారు.

ఉద్యోగులకు అండగా...

ఎస్ఎస్ పల్లంరాజు, ఎస్టీయూ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి, అమలాపురం



జగన్ పాలనలో పీఆర్సీలు లేవు, పీఎఫ్ లేదు. టీఏలు లేవు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఇంకా రూ.25వేల కోట్లు చెల్లించాల్సి ఉంది. సకాలంలో జీతాలు ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉంది. కూటమి మేనిఫెస్టో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు అండగా ఉండేలా ఉంది. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పీఆర్సీ ప్రకటించేలోపు ఐఆర్ ఇస్తామన్నారు. ప్రధానంగా సీపీఎస్‌పై సమీక్ష చేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామనడం ఆనందదాయకం.

బ్రాహ్మణుల సంక్షేమానికి పెద్దపీట



మేనిఫెస్టోలో మెనిఫెస్టోలో దేవాలయాలు, బ్రాహ్మణుల సంక్షేమానికి పెద్దపీట వేశారు. తద్వారా బ్రాహ్మణ సామాజికవర్గంపై ఎంత గౌరవం ఉందో తెలుస్తోంది. రాజకీయపరంగా కూడా అవకాశం కల్పిస్తామని చెప్పడం ఆనందదాయకం.

రాణి శ్రీనివాసశర్మ, టీడీపీ బ్రహ్మణ సాధికార సమితి అమలాపురం పార్లమెంటు కన్వీనర్, ఉడిమూడి, పి.గన్నవరం మండలం

నిరుద్యోగులకు ఎంతో భరోసా

మట్టపర్తి మణికంఠ, రావులపాలెం



మెగా డీఎస్సీ విడుదల ద్వారా ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయి. ఎంఎస్ఎంఈ ద్వారా అవకాశాలు కల్పించడం వయోపరిమితి దాటిన వారికి లాభదాయకం. యువతీ, యువకులకు నైపుణ్య శిక్షణ ఇస్తామనడం అభినందనీయం.

అందరికీ మేలు చేసేలా ఉంది

పోలిశెట్టి కృష్ణ, చిరు వ్యాపారి, ముమ్మిడివరం



ప్రజాగళం మేనిఫెస్టో అందరికీ మేలు చేసేలా ఉంది. విద్యుత్ చార్జీలు పెంచమని ఇచ్చిన హామీ ఎంతో ఊరటనిస్తోంది. ఇసుక ఉచిత పాలసీ మధ్య తరగతి ప్రజల గృహ నిర్మాణానికి ఉపయోగపడుతుంది. తద్వారా భవన నిర్మాణ రంగ కార్మికులకు మేలు జరుగుతుంది.

అమ్మఒడి ఒకరికే ఇస్తే.. మరో బిడ్డను జగన్ దత్తత తీసుకుంటాడా?

- నాసిరకం మద్యంతో కోట్లు దోపిడీ
- పీసీసీ చీఫ్, జగన్ సోదరి షర్మిల ధ్వజం

అంబాజీపేట, ఏప్రిల్ 30: రాష్ట్రంలో కల్తీ మద్యం తాగి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నా.. ప్రభుత్వ మద్యం షాపుల్లో నాసిరకం మద్యం విక్రయించి జగన్ అండ్‌కో కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట నాలుగురోడ్ల జంక్షన్‌లో పి.గన్నవరం అసెంబ్లీ అభ్యర్థి కొండేటి చిట్టిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏపీ న్యాయ యాత్ర రోడ్‌షోలో ఆమె ప్రసంగించారు. వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపిస్తే కుటుంబంలో ఒక విద్యార్థికి మాత్రమే అమ్మఒడి ఇస్తానన్న జగన్ మిగిలిన బిడ్డలను దత్తత తీసుకుంటాడా అన్నారు. పి.గన్నవరం నియోజకవర్గానికి సీఎం జగన్ వచ్చినప్పుడు ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ద్వారా అనేక హామీలు ఇచ్చారని ఒక్కటైనా అమలు చేశారా అని ప్రశ్నించారు. గోదావరి వరదల సమయంలో కాజ్‌వేలు ఏర్పాటు, రివిట్‌మెంట్ నిర్మాణం వంటి హామీలు నేటికి గాలిలోనే ఉన్నాయన్నారు.ప్రధాన రహదారులు గోతులమయంగా ఉన్నా కనీసం పట్టించుకోలేదని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కేంద్రం, రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకూ రుణమాఫీ, పంటలకు పెట్టుబడికి రుణాలు, మద్దతు ధర కల్పిస్తామన్నారు. రాజన్న బిడ్డ మీ ముందుకు వచ్చిందని, గతంలో రాజశేఖర్‌రెడ్డి ప్రజల కోసం ఎలా ఆలోచించి పథకాలు ప్రవేశపెట్టి పేదలకు అందించారో అదే విధంగా అందిస్తానన్నారు. ప్రత్యేక హోదా సాధన, పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసేలా కృషిచేస్తానన్నారు.అనంతరం ఎంపీ అభ్యర్థి జంగా గౌతమ్, అసెంబ్లీ అభ్యర్థి కొండేటి చిట్టిబాబులను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కామన ప్రభాకరరావు, అయితాబత్తుల సుభాషిణి, ములపర్తి మోహనరావు, నెల్లి వెంకటరమణ, ఆదుర్తి నారాయణమూర్తి, నేతల నాగరాజు, నాగవరపు నాగరాజు, పితాని ఆనందరావు, మహ్మద్ ఇస్మాయిల్, కొండేటి వెంకటేశ్వరరావు, ధర్మారావు పాల్గొన్నారు.



అంబాజీపేట కూడలిలో షర్మిల సభకు భారీగా హాజరైన జనం



ప్రజలకు అభివాదం చేస్తున్న షర్మిల

ప్రజారంజక పాలన చేసి చూపిస్తా

కొత్తపేట అసెంబ్లీ కూటమి అభ్యర్థి బండారు సత్యానందరావు



వైసీపీ ప్రభుత్వంలో అరాచకాలు, బెదిరింపులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు పెరిగిపోయాయి. గంజాయి, డ్రగ్స్ సంస్కృతి ఆవిష్కృతమైంది. వాటి నుంచి యువతను కాపాడి వారి భవిష్యత్తుకు దారి చూపిస్తాను. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నియోజకవర్గంలోని సమస్యలను గుర్తించి వాటిని ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరిస్తాను. అన్ని వర్గాల ప్రజల ఆదరణతో పాటు కూటమి నేతల సహకారంతో విజయం సాధిస్తాను అంటున్నారు కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గానికి కూటమి తరపున పోటీ చేస్తున్న టీడీపీ అభ్యర్థి బండారు సత్యానందరావు...

ఆయనతో ప్రత్యేక ఇంటర్వ్యూ.., 7లో

అట్లుంటది జగన్‌తోని...



సిరా గుర్తు చెరిగిపోదు..

పెద్దాపురం, ఏప్రిల్ 30 : పోలింగ్ కేంద్రంలో ఓటు వేయడానికి ముందు ఓటరు చూపుడు వేలిపై సిరా చుక్కను గుర్తుగా పెడతారు. దీంతో ఓటరు మరోసారి ఓటు వేయడానికి వీలుండదు. దొంగ ఓట్ల కట్టడికి ఎన్నికల కమిషన్ ఈ నిబంధన రూపొందించింది. ఓటరు వేలిపై సిరా గుర్తు 72 గంటలు పాటు చెరగకుండా ఉంటుంది. మైసూరుకు చెందిన మైసూర్ పెయింట్స్ అండ్ వార్నిష్ పరిశ్రమ తయారుచేసిన ఇంకును 1962 నుంచీ ఉపయోగిస్తున్నారు. సిరాలో 7.25 శాతం సిల్వర్ నైట్రేట్ కలపడం వల్ల తొందరగా చెరిగిపోదు.

వీళ్ల సీజన్ నడుస్తోంది!



సామర్లకోట, ఏప్రిల్ 30: ఎన్నికలు వచ్చాయంటే కొందరికి పండుగే. ఎన్నికలప్పుడు వీరు చేసే హడావుడి అంతా ఇంతా కాదు. ఆ పార్టీ ఈ పార్టీ అనే తేడా లేకుండా అన్ని చోట్లా వీరే కనిపిస్తుంటారు. ఎక్కడికి వెళ్లినా పాదరసంలా వారితో అంటుకుపోతారు. ఆ అభ్యర్థి విజయం కోసం పనిచేస్తున్నట్లు బిల్డప్ ఇస్తుంటారు. ఉదయం ఓ పార్టీ అభ్యర్థి హడావుడి చేసి సాయంత్రానికి మరో పార్టీ వద్ద అదే హడావుడి చేస్తారు. ఇలాంటివి రాజకీయాల్లో సహజమే కానీ గతంలో అలాంటి వారిని ఇట్టే కనిపెట్టేసే వారుంటారు. ఎందుకంటే వారి సంఖ్య చాలా పరిమితంగా ఉండేది. ఈ సారి పెద్దాపురం నియోజకవర్గంలో వీరి సందడి ఎక్కువగా కనిపిస్తోంది. ఓటర్లకు విందులు, బహుమతులు ప్రదానం చేసే సమయంలో వీరిదే సందడి. వివిధ సంఘాలలోనూ వీరే కనిపించడం మరీ విచిత్రం. ఇప్పుడే ఇలా ఉంది ఇంకా ప్రచారం ఊపందుకుంటే ఎన్ని వింతలు చూడాల్సి వస్తుందోనని పలువురు పేర్కొంటున్నారు.

పోలింగ్ ఆలస్యమైతే సమయం పెంచరు



పెద్దాపురం, ఏప్రిల్ 30: ఏ కారణంతోనైనా పోలింగ్ ప్రారంభం కావడం ఆలస్యమైతే సమయం పెంచరు. నిర్ణీత సమయానికి క్యూలైన్లో ఉన్నవారికి ఓటు వేసేందుకు అనుమతిస్తారు. ఎంతరాత్రి అయినా సరే వారంతా ఓటు వేసేవరకూ పోలింగ్ కొనసాగుతుంది. పోలింగ్ కేంద్రంలో కానీ, కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో కానీ అభ్యర్థి, మరే వ్యక్తి కూడా ఫలానా గుర్తుకు, వ్యక్తికి ఓటు వేయాలని ప్రచారం చేయకూడదు. గ్రామాలు, పోలింగ్ కేంద్రాల పరిధిలో ఏదైనా కారణాలతో ఓటింగ్ బహిష్కరిస్తే రీపోలింగ్ నిర్వహించరు. పోలింగ్ కేంద్రంలోకి వెళ్లడానికి అభ్యర్థి గన్‌మెన్‌కు అనుమతి లేదు. ఒకవేళ ఓటు వేసేందుకు గన్‌మెన్ వస్తే తన వద్ద ఉన్న ఆయుధాన్ని పోలీసుల వద్ద ఉంచి ఓటు వేసి తిరిగి వచ్చి తీసుకోవాలి. ఓటు వేసేటప్పుడు ఫొటోలు తీయడం, వీడియో చిత్రీకరించడం నేరం. ఇది రహస్య ఓటింగ్‌కు భంగం కలిగిస్తుంది.



పంట పొలాల సాగు తర్వాత ఆ స్థాయిలో ఉపాధినిచ్చేది పాడి పరిశ్రమ. పాడి పశువుల పెంపకంపై ఆధారపడి వేలాది మంది జీవిస్తుంటారు. అయితే వైసీపీ ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన వాటిలో పాడి పరిశ్రమ కూడా ఒకటి.. ఈ ఐదేళ్ల కాలంలో పాడి రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. పాడి పరిశ్రమ వృద్ధి కోసం టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను అధికారంలోకి రాగానే వైసీపీ రద్దు చేసింది.

టీడీపీ హయాంలో పాల పోటీల నిర్వహణ (ఫైల్)

నిలిచిన మినీ గోకులం నిర్మాణం

వైసీపీ ఐదేళ్ల పాలనలో గొడ్డుకాలం

• (మండపేట)

- జగన్ ప్రభుత్వంలో పాడి పరిశ్రమపై తీవ్ర నిర్లక్ష్యం
- టీడీపీ ప్రభుత్వంలో అమలు చేసిన పథకాలన్నీ రద్దు
- దాణాపై సబ్సిడీ పూర్తిస్థాయిలో తగ్గింపు
- పాల పోటీలు, పశువుల అందాల పోటీల ఊసేలేదు
- ఆర్థిక ఇబ్బందుల్లో పాడి రైతులు

గత టీడీపీ ప్రభుత్వంలో ఐదేళ్లలో రైతులకు సబ్సిడీపై సైలజ గడ్డిని అందజేసేవారు. అలాగే మేలు జాతి పశువులు పెంచే రైతులను ప్రోత్సహిస్తూ ప్రోత్సాహకాలు అందేవి. టీడీపీ ప్రభుత్వంలో పాడి రైతులకు పశువుల పాకలకు బదులుగా షెడ్లు నిర్మించుకునేందుకు మినీ గోకులం పేరిట సబ్సిడీతో కూడిన రుణాలు అందించేవారు. పాడి రైతులకు సైలజ గడ్డిని కిలో రూ.2కే అందించారు. పశు దాణా 75 శాతం మేర సబ్సిడీతో కిలో రూ.4 కే అందించారు. ఉపాధి హామీ పథకంలో గోకులాలు, మినీ గోకులాలు నిర్మించారు. అయితే జగన్ ప్రభుత్వం వచ్చాక ఇవన్నీ మాయమయ్యాయి.



పాడి రైతులను పట్టించుకునే వారే కరువయ్యారు. దాణా, గడ్డిపై సబ్సిడీలు పూర్తిస్థాయిలో తగ్గించేశారు. గోకులాలు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు, బకాయిల చెల్లింపు జరగలేదు. దీంతో వారు అప్పులపాలయ్యారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఉపాధి పథకంలో పశుగ్రాసం పెంపకం జరిగేది. అది కూడా ఈ ఐదేళ్లలో నిలిచిపోయింది. గ్రామాల్లో పశువుల కోసం చేతి పంపుల వద్ద తొట్టెలు నిర్మించేవారు కానీ ఇప్పుడు అవేమీ లేకుండా పోయాయి.

ఆంధ్రా హరియాణాకు అన్యాయం

మండపేట, ఆలమూరు పరిసర ప్రాంతాలకు పశువుల పెంపకంలో ఆంధ్రా హరియాణాగా పేరుంది. అయితే ఇక్కడ పాడి పరిశ్రమ అభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. పశుగ్రాస ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో పాడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. టీడీపీ హయాంలో ప్రతిఏటా రాష్ట్రస్థాయిలో మండపేటలో పాల పోటీలు, పశువుల అందాల పోటీలు నిర్వహించి ప్రోత్సహించేవారు. అయితే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఐదేళ్లలో ఒక్కసారి కూడా అలాంటి పోటీలు నిర్వహించిన పాపాన పోలేదు.

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో పశువులు సంఖ్య, ఆవులు 75,460 గేదెలు, 1,53,542, మేకలు, 25,111, గొర్రెలు, 23,518, పందులు, 6268 వరకు ఉన్నాయి.



సైలజ గడ్డి

టీడీపీకి కంచుకోట


బూరుగుపూడి





సీతానగరం, ఏప్రిల్ 30: తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం నుంచి గతంలో ఉన్న బూరుగుపూడి నియోజక వర్గం కంచుకోటగా నిలిచేది. బూరుగుపూడి నియోజకవర్గంలో 1983లో జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసిన పెందుర్తి సాంబశివరావు గెలుపొందారు. తదుపరి 1985లో జరిగిన ఎన్నికలలో రెండో సారి తెలుగుదేశం తరపున పెందుర్తి సాంబశివరావు గెలిచారు. 2 సార్లు ఎమ్మెల్యేగా చేసిన తర్వాత 1989లో బదిరెడ్డి అప్పన్న దొర ఇందిరా కాంగ్రెస్ తరపున పోటీ చేసి గెలిచారు. 1994లో జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరపున పోటీచేసిన కోర్పు వెంకట రామకృష్ణ గెలుపొందారు. 1999లో జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం తరపున పోటీచేసిన కోర్పు అచ్చిమాంబ గెలుపొందారు. 2004లో జరిగిన ఎన్నికలలో ఇందిరా కాంగ్రెస్ తరపున పోటీచేసిన చిట్టూరి రవీంద్ర గెలుపొందారు. 2009లో పునర్విభజన అనంతరం జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసిన పెందుర్తి వెంకటేష్ గెలిచారు. 2014లో రాజానగరం నియోజకవర్గంగా మారిన తర్వాత జరిగిన మొదటి ఎన్నికలలో పెందుర్తి వెంకటేష్ తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసి గెలుపొందారు. 2019లో జరిగిన ఎన్నికలలో వైసీపీ తరపున పోటీ చేసిన జక్కంపూడి రాజా గెలుపొందారు. ఇక్కడ 9 ఎన్నికలలో 6 సార్లు తెలుగుదేశం గెలవగా 2 సార్లు కాంగ్రెస్ పార్టీ ఒకసారి వైసీపీ విజయం సాధించింది. ఇప్పటికీ తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్న రాజానగరం నియోజకవర్గంలో ఈ సారి సైకిల్ గుర్తు లేకుండానే ఎన్నికలు జరుగుతున్నాయి. బీజేపీ, జనసేన, తెలుగుదేశం పొత్తులో భాగంగా రాజానగరం జనసేనకు కేటాయించడంతో ఇక్కడ కూటమి తరపున జనసేన గుర్తుతో బత్తుల బలరామకృష్ణ పోటీలో ఉన్నారు.

12 రకాల కార్డులు ఓకే



కలెక్టరేట్(కాకినాడ), ఏప్రిల్ 30: ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఫొటో ఓటరు గుర్తింపు కార్డుతో పాటు మరో 12 రకాల కార్డులను చూపించవచ్చునని కాకినాడ జిల్లా కలెక్టర్ జె.నివాస్ తెలిపారు. ఆధార్‌కార్డు, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు, బ్యాంకు కానీ పోస్టాఫీస్ ఫొటోలతో కూడిన పాస్‌బుక్‌లు చూపించవచ్చునన్నారు. అలాగే కార్మిక మంత్రిత్వశాఖ జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు, ఇండియన్ పాస్‌పోర్టు, పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్‌లు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు ఫొటోలతో జారీ చేసిన సర్వీస్ గుర్తింపు కార్డులు వినియోగించాలన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు జారీ చేసిన అఫీషియల్ గుర్తింపు కార్డులు, సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్‌మెంట్ మంత్రిత్వ శాఖ జారీ చేసిన యునిక్ డిజెబులిటీ ఐడీ కార్డులను చూపించాలన్నారు.

'స్వతంత్ర' భావాల కోట

రామచంద్రపురం నియోజకవర్గం




ఎస్.ఆర్.కె.నరసరాజు



నందివాడ సత్యనారాయణ



నున్న వీర్రాజు



పిల్లి అప్పారావు



ఎస్.ఆర్.కె.రామచంద్రరాజు



మేడిశెట్టి రామారావు




పిల్లి సుభాష్‌చంద్రబోస్



తోట త్రిమూర్తులు



ద్రాక్షారామ ఆలయం



రామచంద్రపురం కోట

ఎన్నిక	విజేత	పార్టీ
1952	ఎస్.ఆర్.కె.నరసరాజు	ప్రజాపార్టీ
1953	కె.పట్టాభిరామయ్య	సీపీఐ
1955	ఎస్.ఆర్.కె రామచంద్రరాజు	ప్రజాపార్టీ
1962	నందివాడ సత్యనారాయణరావు	స్వతంత్ర
1967	నున్న వీర్రాజు	స్వతంత్ర
1970	మల్లిపూడిరామసంజీవరావు	కాంగ్రెస్(ఏకగ్రీవం)
1972	డి.సత్యనారాయణరెడ్డి	కాంగ్రెస్
1978	పిల్లి అప్పారావు	స్వతంత్ర
1982	ఎస్.ఆర్.కె.రామచంద్రరాజు	టీడీపీ
1985	ఎం.వి.వి.రామారావు	టీడీపీ
1989	పిల్లి సుభాష్‌చంద్రబోస్	కాంగ్రెస్
1994	తోట త్రిమూర్తులు	స్వతంత్ర
1999	తోట త్రిమూర్తులు	టీడీపీ
2004	పిల్లి సుభాష్‌చంద్రబోస్	స్వతంత్ర
2009	పిల్లి సుభాష్‌చంద్రబోస్	కాంగ్రెస్
2012	తోటత్రిమూర్తులు(ఉపఎన్నిక)	కాంగ్రెస్
2014	తోట త్రిమూర్తులు	టీడీపీ
2019	చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ	వైసీపీ

పుణ్యతీరం

20 కిలోమీటర్లలో గౌతమినది తీరం.. దక్షిణకాశీగా పేరొందిన పంచారామ క్షేత్రం..మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామివారు కొలువు దీరిన పుణ్యధామం. కోటిపల్లి వంటి పుణ్యక్షేత్రాలకు నెలవైంది రామచంద్రపురం నియోజకవర్గం.. రాజకీయంగా సంచలన తీర్పులు ఇచ్చే ఓటర్లు ఉన్న స్వతంత్ర అభ్యర్థుల స్థావరం ఇది..కె.గంగవరం మండలం కూళ్ల నుంచి బ్రహ్మపురి వరకు 18 కిలోమీటర్లు గౌతమీ నదీ తీరం రామచంద్రపురానికి వరం. ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రాలు ద్రాక్షారామ భీమేశ్వరాలయం, కోటిపల్లి ఛాయాసోమేశ్వర స్వామి ఆలయం ఈ నియోజకవర్గంలోనే ఉన్నాయి. ఆధ్యాత్మిక, ప్రశాంతతలకు నిలయమైన ఆదివారపుపేట బాలయోగి ఆశ్రమం ఈ ప్రాంతంలోనిదే....

స్వరూపం..


ఆది నుంచి రామచంద్రపురం నియోజకవర్గం రామచంద్రపురం పట్టణం, మండలం, పామర్రు మండలం, కపిలేశ్వరపురం మండలంలో మాచర, కోరుమిల్లి, టేకి, వాకతిప్ప గ్రామాలతో నియోజకవర్గంగా ఉండేది. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో రామచంద్రపురం పట్టణం, మండలం, కె.గంగవరం, కాజులూరు మండలాలతో నియోజకవర్గంగా ఏర్పాటయ్యింది.

వలసకు కేంద్రం

రామచంద్రపురం నియోజకవర్గం పూర్తిగా వ్యవసాయ ఆధారిత ప్రాంతం, కొన్ని గ్రామాల్లో ఆక్వాసాగు జరుగుతోంది. కౌలు సాగు చేసుకునే కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు అధికంగా ఉన్నారు. వ్యవసాయం రంగం కుదేలు కావడంతో గ్రామాల నుంచి రైతుకూలీలు హైదరాబాద్‌కు వలసలు పోతున్నారు. నియోజకవర్గంలో ప్రతీ గ్రామం నుంచి 25 నుండి 100 కుటుంబాలు వరకు హైదరాబాద్‌కు వలస వెళ్లాయి. వ్యవసాయేతర పనులు చేసుకుంటూ ఉపాధి పొందుతున్నారు. యానాం నుంచి కె.గంగవరం మీదుగా హైదరాబాద్‌కు 8 సర్వీసులు, కాకినాడ నుంచి ద్రాక్షారామ, రామచంద్రపురం మీదుగా పదుల సంఖ్యలో బస్సు సర్వీసులు నిర్విరామంగా నడుస్తున్నాయంటే వలసల తీవ్రత అర్థం చేసుకోవచ్చు.

రెవెన్యూ డివిజన్

రామచంద్రపురం నియోజకవర్గం రాజమండ్రి ఆర్డీవో పరిధిలో ఉండేది. 2013లో రామచంద్రపురం కేంద్రంగా రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటయ్యింది. రామచంద్రపురం, కె.గంగవరం, కాజులూరు, రాయవరం, మండపేట, కపిలేశ్వరపురం, అనపర్తి, బిక్కవోలు మండలాలతో ఆవిర్భవించింది. నూతన జిల్లాల ఏర్పాటుతో 5 మండలాలతో రెవెన్యూ డివిజన్‌గా కొనసాగుతోంది.



చెల్లుబోయిన వేణు



ఆర్టోస్ కంపెనీ

గోదారి ఈత

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉండగా నియోజకవర్గానికి జిల్లా కేంద్రం కాకినాడ అందుబాటులో ఉండేది. ప్రస్తుతం డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో చేర్చడంతో అమలాపురానికి ప్రజలు వెళ్లాలంటే లంక మేత గోదారి ఈతగా మారింది. అయితే కోటిపల్లి వద్ద పంటు దాటి వెళ్లాలి...లేదా రావులపాలెం మీదుగా గాని యానాం మీదుగా గాని 50 కిలోమీటర్లుకు పైగా ప్రయాణం చేయాల్సి వస్తుంది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కోటిపల్లి ముక్తేశ్వరం వంతెన నిర్మాణం జరిగితే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదు.

• (ద్రాక్షారామ)

సంచలన తీర్పులు

నియోజకవర్గానికి 14 సార్లు సాధారణ ఎన్నికలు జరుగగా 5 సార్లు స్వతంత్ర అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. నందివాడ సత్యనారాయణ 1962లో తొలి సారి స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించారు. తదుపరి 1967లో నున్న వీర్రాజు, 1978లో పిల్లి అప్పారావులు స్వతంత్ర అభ్యర్థులుగా గెలుపొందారు. 1994లో తోట త్రిమూర్తులు, 2004లో పిల్లి సుభాష్ చంద్రబోస్‌లు స్వతంత్య అభ్యర్థులుగా గెలుపొందారు. 1994లో గుత్తుల సూర్యనారాయణబాబుకు టీడీపీ టికెట్ కేటాయించడంతో వ్యతిరేకించిన నాయకులు తోట త్రిమూర్తులను స్వతంత్ర అభ్యర్థిగా నిలిపి గెలిపించారు. తెలుగుదేశం ప్రభంజనంలో తోట గెలుపొందారు. అదే విధంగా 2004లో కాంగ్రెస్ పార్టీ టికెట్ పంపన అర్జునరావుకు ఇచ్చారు. దీంతో పిల్లి సుభాష్ చంద్రబోస్ స్వతంత్య అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభంజనంలో బోస్ గెలుపొందారు. 1970లో జరిగిన ఉప ఎన్నికలో మల్లిపూడి సంజీవరావు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఏక గ్రీవంగా ఎన్నుకున్న చరిత్ర రామచంద్రపురం ఓటర్లకుంది. ఇప్పటి వరకు నియోజకవర్గంలో ఒకేపార్టీ(గుర్తుపై)వరుసగా రెండుసార్లు గెలిచినవారులేరు. ఇంతటి సంచలన తీర్పునిచ్చే ఓటర్లు ఉన్న నియోజకవర్గం రామచంద్రపురం.

సమస్యలు ఇవీ

కె.గంగవరం మండల కేంద్రం, కోటిపల్లిలో తాగునీటి సమస్య ఉంది. ఆక్వా సాగుతో భూగర్భ జలాలు కలుషితం కావడంతో తాగునీటి సమస్యలు పలు గ్రామాలు ఎదుర్కొంటున్నాయి. కాజులూరు మండలంలో శిథిలమైన వంతెనలు, రహదారులు దెబ్బతినడంతో ప్రజలు నరకయాతన పడుతున్నారు. ద్రాక్షారామలో కంపోస్టు యార్డు పెద్ద సమస్యగా ఉంది. రామచంద్రపురం పట్టణంలో ఇంటింటికి తాగునీరు అందించాల్సి ఉంది. టిడ్కో గృహాల సముదాయంలో మౌలిక వసతులు కల్పన పూర్తి చేయాలి. అక్రమ పశు కభేళా సమస్య పట్టణ, మండల ప్రజలను దశాబ్దాలుగా పట్టి పీడిస్తోంది.

బియ్యం, ఆక్వా ఎగుమతులకు కేంద్రం

రామచంద్రపురం బియ్యం, ఆక్వా ఎగుమతులకు కేంద్రంగా మారుతోంది. కోటిపల్లి, ముక్తేశ్వరం మధ్య గోదావరిపై బ్రిడ్జి నిర్మాణం జరగాలి. దీంతో కోనసీమప్రాంతానికి కాకినాడ మరింత దూరాభారం తగ్గుతుంది. రవాణా పెరగడంతో కోటిపల్లి నుంచి ద్రాక్షారామ మీదుగా గొల్లపాలెం వరకు ఈ ప్రాంతం అభివృద్ధి సాధిస్తుంది. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వంలో ప్రతిపాదించిన జొన్నాడ నుంచి యానాం వరకు ఏటిగట్టు విస్తరణ రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తే రెండు జాతీయ రహదారుల అనుసంధానం అవుతుంది. దీంతో పాటు గౌతమీ నదీతీరం పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి సాధిస్తుంది. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు స్థాపించి ఉపాధి కల్పించాలి.

ప్రసిద్ధి కట్టడం రాజా వారి కోట

రామచంద్రపురంలో ప్రసిద్ధిగాంచిన కట్టడం రాజావారి కోట. కోటలో ఎన్నో చలన చిత్రాలు షూటింగ్‌లు జరుపుకుని ఘన విజయం సాధించాయి.. అదే విధంగా స్వదేశీ శీతల పానీయం ఆర్టోస్. కామర్ల రోగులకు వెల్ల కామెర్ల మందు రాష్ట్రంలో పేరుగాంచింది.

ఓటర్ల వివరాలు

మొత్తం ఓటర్లు: 203153

పురుషులు: 100628

స్త్రీలు: 102524

ఇతరులు:1

ప్రజారంజక పాలన
చేసి చూపిస్తా



ప్రచారంలో అన్ని వర్గాల ప్రజల ఆదరణ మరువలేను

కూటమి శ్రేణులు నా విజయానికి నిరంతరం కృషి చేస్తున్నారు

ఎస్సీ, బీసీలకు న్యాయం చేస్తా

కొత్తపేట అసెంబ్లీ కూటమి అభ్యర్థి బండారు సత్యానందరావు

ప్రశ్న: మీ ఎన్నికల ప్రచారం ఎలా సాగుతోంది?

బండారు: ప్రజలు, కూటమి నేతల సహకారంతో బ్రహ్మాండంగా సాగుతోంది. ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు చూపిస్తున్న ఆదరణ మరువలేనిది. మహిళలు హారతులు ఇచ్చి మరీ స్వాగతం పలుకుతున్నారు.

ఏ వర్గాల ప్రజలు ఎలా స్పందిస్తున్నారు?

అన్ని వర్గాల ప్రజలూ నన్ను ఆదరిస్తున్నారు. ముఖ్యంగా ఎస్సీ బీసీ సామాజికవర్గాలు ఎంతో ఆదరణతో ముందుండి నడిపిస్తున్నారు.

మీకు ఉన్న విజయావకాశాలు. ఎందుకంత ధీమా?

నా 15 ఏళ్ల పాలనలో నియోజకవర్గంలో ఏ ఒక్క కులఘర్షణా జరగలేదు. అన్ని వర్గాలను సమదృష్టితో చూసి వివాదరహితుడిగా పేరొందాను. గ్రామాలను ఎంతో అభివృద్ధి చేశాను. ప్రజలందరికీ మౌలిక వసతులు కల్పించాను. బల్లకట్టు వున్న ప్రదేశాల్లో వంతెనలు నిర్మించాము. అవసరమైన రహదారుల నిర్మాణంతో పాటు మెగా వాటర్ ప్రాజెక్టు మంజూరు చేయించాను. నాపైన, కూటమి ప్రభుత్వంపైన ప్రజల విశ్వాసమే నా గెలుపునకు దోహదం చేస్తుంది.

మెజార్టీ వర్గాల కోసం మీరు ఏం చేయబోతున్నారు?

మెజార్టీ వర్గాలుగా ఉన్న ఎస్సీ, బీసీలకు జగన్ ప్రభుత్వంలో అన్యాయం జరిగింది. ఎస్సీ, బీసీ సబ్ ప్లాన్ నిధులు ఇస్తాము. అంతేగాక ఆయా కార్పొరేషన్లను కూటమి ప్రభుత్వం వచ్చాక పునరుద్ధరిస్తాం. బీసీ డిక్లరేషన్‌తో ఆ సామాజికవర్గాల అభివృద్ధికి పాటుపడతాం.

వైసీపీ హయాంలో జరిగిన అన్యాయాలు ఏమిటి?

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇసుకను అక్రమంగా దోచుకున్నారు. భూ కబ్జాలు, ల్యాండ్ సెటిల్‌మెంట్లు, దందాలు, బెదిరింపులతో పాటు ఎన్నడూ లేని విధంగా గంజాయి సంస్కృతిని ఈ ప్రాంతానికి తీసుకువచ్చారు. యువత భవిష్యత్తును పాడుచేశారు. ఇళ్ల స్థలాల సేకరణలో భాగంగా ఊళ్లకు దూరంగా ఎందుకూ పనికిరాని భూములను కొనుగోలు చేసి కోట్లాది రూపాయలు దోచుకున్నారు. ఈ అవినీతి, అక్రమాల మూలంగానే వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగింది. వారంతా ప్రజా పాలన కోసం ఎదురు చూస్తున్నారు.

గెలిచిన వెంటనే నియోజకవర్గంలో చేసే పనులు?

ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తాను. రహదారుల నిర్మాణం, పంట కాలువల ఆధునికీకరణపై దృష్టిసారిస్తాను.

కూటమి నేతలు ఎలా సహకరిస్తున్నారు?

టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు నా విజయం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. కులమతాలకు అతీతంగా యువకులు ప్రచారంలో ముందుంటున్నారు.

ఎన్నికల హామీలపై స్పందన ఎలా ఉంది?

టీడీపీ సూపర్‌సిక్స్ పథకాలకు మహిళలు, యువతీ, యువకులు, నిరుద్యోగుల నుంచి మంచి స్పందన వస్తోంది.

మీ కుటుంబ సభ్యుల తోడ్పాటు ఎలా ఉంది?

జ: నా సోదరుడు, జనసేన ఇన్‌చార్జి బండారు శ్రీనివాస్, నా భార్య, కుమారులు, కోడళ్లు, బంధువులు నా విజయం కోసం అహర్నిశలూ కృషి చేస్తున్నారు. వారి సహకారం మరువలేనిది.

\- కొత్తపేట

నేడు ఉప్పెన సినిమా హీరో వైష్ణవ్‌తేజ్ రోడ్‌షో



కొత్తపల్లి, ఏప్రిల్ 30: పిఠాపురం నియోజకవర్గం కొత్తపల్లి మండలంలో బుధవారం ఉప్పెన సినిమా హీరో వైష్ణవ్ తేజ్ పర్యటించనున్నారు. పిఠాపురం నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి పవన్‌కు మద్దతుగా రోడ్‌షో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ కొత్తపల్లి మండలాధ్యక్షుడు అనిశెట్టి సత్యానందరెడ్డి, జనసేన నాయకులు డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్, మత్సా అప్పాజీ, తెలగంశెట్టి వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. మంగళవారం కొత్తపల్లి సురక్ష ప్యాలెస్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో రోడ్డు షో వివరాలను తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు పిఠాపురం నవఖండ్రవాడ నుంచి వైష్ణవ్ తేజ్ రోడ్డుషో ప్రారంభిస్తారన్నారు. అనంతరం కొత్తపల్లి మండలం కొండెవరం, ఇసుకపల్లి మీదుగా నాగులాపల్లి, రమణక్కపేట, రామరాఘవపురం, ముమ్మిడివారిపోడులో పవన్‌కు మద్దతుగా ప్రచారం చేస్తారన్నారు. అనంతరం శ్రీరాంపురం నుంచి కోనపాపపేట, శీలంవారిపాలెం మీదుగా మూలపేట సెజ్ కాలనీ చేరుకుంటారని చెప్పారు. అక్కడి నుంచి మూలపేట సెంటర్‌లో రోడ్డుషోలో ప్రసంగిస్తారన్నారు. రామన్నపాలెం, అమీనాబాద్ సెంటర్ నుంచి యండపల్లి ఎస్సీ పేట, యండపల్లి జంక్షన్, కొత్తపల్లి మీదుగా ఉప్పాడ బీచ్‌రోడ్ సెంటర్లో రోడ్‌షోలో ప్రచారం నిర్వహిస్తారని, భారీగా ప్రజలు తరలిరావాలని కోరారు. గవర రాంబాబు, మురాలశెట్టి సునీల్‌కుమార్, కంబాల దాసు, గుండా అప్పారావు, గవర నాగేశ్వరరావు తదితర టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

కుమారుడి చిత్రహింసలు భరించలేక..

ఇనుపరాడ్డుతో కొట్టిచంపిన తండ్రి



అరవింద్(ఫైల్)

కాకినాడ రూరల్, ఏప్రిల్ 30: వ్యసనాలకు బానిసై చిత్రహింసలకు గురి చేస్తున్న కొడుకుని కన్న చేతులే హతమార్చాయి. వేధింపులు తాళలేక విసిగివేసారిపోయిన కన్న తండ్రే కొడుకును కడతేర్చాడు. కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం పిల్లకాలువ రోడ్డు సమీపంలోని వివేకానంద పాఠశాల వీధిలో ఈ సంఘటన జరిగింది. ఈ వీధిలోని ఓ ఇంట్లో గుడాల వీరవెంకటరమణ (బుజ్జి), భార్య లక్ష్మి, కొడుకు అరవింద్ కొన్నేళ్లుగా నివాసముంటున్నారు. కుమార్తెకు వివాహం చేసి అత్తవారింటికి పంపించారు. అయితే కొడుకు గుడాల అరవింద్(25)గంజాయి, మద్యానికి బానిసై చెడువ్యసనాలకు లోనయ్యాడు. అంతేకాకుండా ఇటీవల ఓ కారుడ్రైవర్‌పై కత్తితో దాడి చేసినట్లుగా చెబుతున్నారు. ప్రతీరోజూ తాగేసి ఇంటికి రావడం డబ్బుల కోసం తల్లిదండ్రులను వేధించడం అలవాటుగా మారింది. అయితే సోమవారం రాత్రి కూడా ఇంటికి తాగేసి వచ్చిన అరవింద్ రచ్చ చేశాడు. దీంతో తండ్రికి కొడుక్కి వాగ్వాదం జరగ్గా సహనం కోల్పోయిన తండ్రి కొడుకు అరవింద్‌ను రాడ్డుతో కొట్టి హతమార్చాడు. కొన్నిరోజులుగా రెండులక్షలు కావాలని తల్లిదండ్రులను అరవింద్ వేధిస్తున్నట్లు తెలిసింది. కాకినాడ రూరల్ సీఐ శ్రీనివాస్, ఇంద్రపాలెం ఎస్ఐ మణికుమార్ హత్య జరిగిన ఇంటిని పరిశీలించి విచారణ నిర్వహించారు. మృతదేహాన్ని జీజీహెచ్‌కు తరలించామని, అరవింద్ తల్లి ఫిర్యాదు మేరకు హత్య కేసుగా దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నేడు మండపేటలో వారాహి యాత్ర

హాజరుకానున్న జనసేన అధినేత పవన్‌కల్యాణ్

మండపేట, ఏప్రిల్ 30: జనసేన అధినేత పవన్‌కల్యాణ్ బుధవారం ఉదయం పది గంటలకు మండపేటలో జరిగే వారాహి బస్సు యాత్రలో పాల్గొంటారని నియోజకవర్గ కూటమి అభ్యర్థి, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి వేగుళ్ల లీలాకృష్ణ, బీజేపీ నేతలు కె.సత్యనారాయణ, కె.సాయిరాం తెలిపారు. బుధవారం ఉదయం పవన్‌కల్యాణ్ రాజమహేంద్రవరం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి మండపేట బైపాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద దిగి బైపాస్ రోడ్డు నుంచి రోడ్డు మార్గంలో పవన్ మండపేట చేరుకుంటారన్నారు. మండపేట కలవపువ్వు సెంటరులో జరిగే బహిరంగ సభలో పవన్ పాల్గొంటారని తెలిపారు. మండపేటలో జరిగే పవన్ కల్యాణ్ బహిరంగ సభకు నియోజకవర్గ నలుమూలల నుంచి ప్రజలు టీడీపీ జనసేన, బీజేపీ శ్రేణులు అంతా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని నేతలు కోరారు.

స్నేహితుడి మృతదేహాన్ని బైక్‌పై పెట్టుకుని..



ఆత్రేయపురం, ఏప్రిల్ 30: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం బొబ్బర్లంక కాటన్ బ్యారేజీ వద్ద గోదావరిలో స్నానం చేస్తుండగా ఓ యువకుడు మృతి చెందాడు. బుధవారం మధ్యాహ్నం బొబ్బర్లంక పరిధిలోని బ్యారేజీ వద్ద రాజమహేంద్రవరం రూరల్ నామవరానికి చెందిన కొంత మంది యువకులు గోదావరిలో స్నానం చేసి ఆటపాటలతో సందడి చేశారు. అందులో ఓ యువకుడు ప్రమాదవశాత్తు కాలుజారి గల్లంతయ్యాడు. సహచర మిత్రులు కాపాడే ప్రయత్నం చేయగా అప్పటికే మృతి చెందాడు. దీంతో అతడిని బైక్‌పై కూర్చోబెట్టుకుని నామవరం తీసుకెళ్లారు. కాగా ఈ ఘటనపై ఎటువంటి సమాచారం లేదని పోలీసులు తెలిపారు.

పిఠాపురం మద్యం కేసులో మరో ఇద్దరి అరెస్టు

కేసులోని వైసీపీ నేతలు పరారీలో ఉన్నారట!

పిఠాపురం, ఏప్రిల్ 30: పిఠాపురం పట్టణంలో పట్టుబడిన గోవా తయారీ మద్యం కేసుల్లో మరో ఇద్దరిని ఎస్ఈబీ అధికారులు అరెస్టు చేశారు. పట్టణంలోని వైఎస్ఆర్ గార్డెన్స్, సాలిపేట, జగ్గయ్యచెరువు కాలనీ, మండలంలోని కుమారపురం గ్రామాల్లో ఈనెల 26వ తేదీ రాత్రి ఏకకాలంలో పోలీసు, సెబ్ అధికారులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దాడులు నిర్వహించి కోటి రూపాయిలు విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ వ్యవహారానికి సంబంధించి పోలీసులు రెండు కేసులు, సెబ్ అధికారులు రెండు కేసులు నమోదు చేశారు. జగ్గయ్యచెరువు, కుమారపురంల్లో దొరికిన మద్యానికి సంబంధించి పిఠాపురం పట్టణ, రూరల్ పోలీసుస్టేషన్‌ల్లో కేసులు నమోదు కాగా వాటిల్లో సదరు ఇంటి యజమానులు ఇద్దరితో పాటు సరుకు దింపిన ఆటో డ్రైవర్లు ఇద్దరిని మొత్తం నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సెబ్ అధికారులు నమోదు చేసిన రెండు కేసులకు సంబంధించి వారు గోప్యత పాటించడంతో పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఇందులో వైసీపీ నేతలను తప్పించే ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఎట్టకేలకు సెబ్ అధికారులు స్పందించి వైఎస్ఆర్ గార్డెన్స్, సాలిపేటల్లో దొరికిన మద్యానికి సంబంధించి గండికోట దుర్గారామయ్య, నారపురెడ్డి గణేష్‌లను అరెస్టు చేశారు. వీరిని కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు తెలిపారు.

పరారీలో ఉన్నారట..

వైఎస్ఆర్ గార్డెన్స్‌లో మద్యం పట్టుబడిన ఇంటి యజమాని, వైసీపీ పట్టణ అధ్యక్షుడు బొజ్జా దొరబాబు సోదరుడు వీరబాబు, సాలిపేట కేసులో ఇంటి యజమాని అయిన మరో వైసీపీ నేత అయిన అంబటి వీర వెంకట సత్యనారాయణరెడ్డిలు పరారీలో ఉన్నట్లు సెబ్ అధికారులు చెబుతున్నారు. పోలీసులు దాడులు నిర్వహించిన వెంటనే అందరిని అరెస్టు చూపించగా, సెబ్ అధికారులు విచారణలో నిర్లిప్తంగా వ్యవహరించడం విమర్శలకు గురయింది. వైసీపీ నేతలు స్థానంలో వేరే వారిని పెట్టే ప్రయత్నాలు సాగినట్లు ఆరోపణలు వచ్చాయి. కేసును నీరుగార్చే ప్రయత్నాలపై ఆంధ్రజ్యోతిలో ప్రచురితమయిన వార్తా కథనాలపై ఉన్నతాధికారులు స్పందించారు. ఇప్పుడు అధికారులు యజమానులు పరారీలో ఉన్నారని, వారి కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు చెబుతున్నారు. అయితే వైసీపీ నేతలు ముందస్తు బెయిల్ తెచ్చుకునేందుకు వీలుగా సెబ్ అధికారులు సహకారం అందిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అందుకు వారిని అరెస్టు చేయడం లేదని చెబుతున్నారు.

ప్రధాని మోదీ సభా ఏర్పాట్ల పరిశీలన

కడియం, ఏప్రిల్ 30: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈనెల 7వ తేదీన దేశ ప్రధాని నరేంద్రమోదీ రాజమహేంద్రవరం బహిరంగ సభకు రానుండడంతో ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. బీజేపీ స్టేట్ జనరల్ సెక్రటరీ కాశిరాజు, పోలీసు ఉన్నతాధికారులతో కలిసి మంగళవారం సభాస్థలిని పరిశీలించారు. మంగళవారం వేమగిరిలో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న మైదానాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. పార్కింగ్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.

వాగులో పడి డ్రైవర్ మృతి

మోతుగూడెం, ఏప్రిల్ 30: సోకులేరు వాగులో స్నానానికి దిగిన వ్యక్తి కాలు జారి పడి మరణించాడు. ఎటపాక మండలం నందిగామ గ్రామం నుంచి పొగాకు పని నిమిత్తం డ్రైవర్ బుల్లికొండయ్య, క్లీనర్ కలిసి వ్యాన్‌లో రాజమండ్రి వెళ్లారు. తిరిగి వస్తూ సోకులేరు వాగు వద్ద డ్రైవర్ బుల్లికొండయ్య, క్లీనర్ కలిసి స్నానానికి దిగారు. బుల్లికొండయ్య కాలుజారి వాగులో కొట్టుకుపోయాడు. నీటిలోకి దిగిన డ్రైవర్ ఎంతసేపటికీ బయటకు రాకపోవడంతో క్లీనర్ మోతుగూడెం పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఎస్ఐ జి.గోపాలరావు ఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. వాగుకు కొంత దూరాన కొండయ్యను గుర్తించి ఒడ్డుకు చేర్చారు. చింతూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్టు వైద్యులు ధ్రువీకరించారు.



ఐ.పోలవరం మండలం కేశనకుర్రులో ప్రచారానికి వెళ్లిన అమలాపురం లోక్‌సభ కూటమి అభ్యర్థి హరీష్‌మాధుర్, ముమ్మిడివరం అసెంబ్లీ కూటమి అభ్యర్థి దాట్ల బుచ్చిబాబులకు హారతి ఇచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు



అల్లవరం మండలం గుండెపూడిలో హరీష్‌మాధుర్, ఆనందరావులకు సన్మానం

కూటమితోనే యువతకు ఉపాధి అవకాశాలు

అమలాపురం లోక్‌సభ కూటమి అభ్యర్థి హరీష్‌మాధుర్

అమలాపురం టౌన్, ఏప్రిల్ 30: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అమలాపురం లోక్‌సభ నియోజకవర్గం నుంచి కూటమి తరపున పోటీ చేస్తున్న టీడీపీ అభ్యర్థి గంటి హరీష్‌మాధుర్ పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే మెగా డీఎస్సీపై తొలి సంతకం చేసి యువత భవితకు బంగారు బాట వేస్తారన్నారు. జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేసిందని, మరోసారి అవకాశం ఇస్తే ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోతుందని విమర్శించారు. మంగళవారం ఆయన ఐ.పోలవరం మండలం కేశనకుర్రులో ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు), యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి అశోక్‌లతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. దారిపొడవునా మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. యువతతో పాటు చిన్నారులు హరీష్‌తో సెల్ఫీలు తీసుకునేందుకు పోటీపడ్డారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే విధంగా కూటమి మేనిఫెస్టో విడుదల చేశామని వివరించారు. రాష్ట్రంలో సంపదను సృష్టించడం ద్వారా మేలైన, మెరుగైన సంక్షేమ పథకాలను అమలు చేస్తామన్నారు. ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, నాయకులు ధూళిపూడి చక్రం, కడియం తమ్మయ్య, గుత్తుల సాయి, చెల్లి అశోక్, చోడిశెట్టి బ్రహ్మానందం, జనసేన నాయకుడు మద్దింశెట్టి పురుషోత్తం తదితరులుపాల్గొన్నారు. అనంతరం అమలాపురం నియోజకవర్గ పరిధిలోని అల్లవరం మండలంలో ఎమ్మెల్యే అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావుతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించిసైకిల్ గుర్తుపై రెండు ఓట్లువేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, మండల శాఖ అధ్యక్షుడు దెందుకూరి సత్తిబాబురాజు, బొర్రా ఈశ్వరరావు, పెచ్చెట్టి చంద్రమౌళి, వేగిరాజు వెంకట్రాజు, పోతుల సుభాష్‌చంద్రబోస్, పోతుల నాగరాజు, బొక్కా పండు, ఆకుల లక్ష్మణరావు, వడ్డి రాంబాబు, పెచ్చెట్టి విజయలక్ష్మి, లింగోలు పండు, ఇసుకపట్ల రఘుబాబు, రొక్కాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.



ఐ.పోలవరం మండలం కేశనకుర్రులో హరీష్‌మాధుర్, బుచ్చిబాబులతో సెల్ఫీ దిగుతున్న బాలిక



అల్లవరంలో మండలంలో కూటమి అభ్యర్థులు హరీష్‌మాధుర్, ఆనందరావు ప్రచారం

కూటమి మేనిఫెస్టోతో వైసీపీలో ఓటమి భయం

అమలాపురం అసెంబ్లీ కూటమి అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు

అల్లవరం, ఏప్రిల్ 30: టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి మేనిఫెస్టోతో వైసీపీలో ఓటమి భయం పట్టుకుందని అమలాపురం అసెంబ్లీ కూటమి అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు అన్నారు. మండలంలోని దేవగుప్తం, గుండెపూడి, సామంతకుర్రు, ఎస్.పల్లిపాలెం గ్రామాల్లో లోక్‌సభ, అసెంబ్లీ కూటమి అభ్యర్థులు గంటి హరీష్‌మాధుర్, అయితాబత్తుల ఆనందరావు మంగళవారం టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి విజయంతో చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యి సూపర్‌సిక్స్ పథకాలతో పేదల జీవితాలలో వెలుగులు నింపుతారన్నారు. హరీష్‌మాధుర్, ఆనందరావు, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు దెందుకూరి సత్తిబాబురాజులను ఘనంగా సత్కరించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, వేగిరాజు వెంకట్రాజు, బొర్రా ఈశ్వరరావు, పోతుల సుభాష్‌చంద్రబోస్, వేగిరాజు ప్రవీణ, గుంటూరి బాలవెంకట్రాజు, గుబ్బల నాగేశ్వరరావు, పోతుల నాగరాజు, ఆకుల లక్ష్మణరావు, తోలేటి నానాజీ, జనసేన నాయకులు లింగోలు పండు, ఆకుల సూర్యనారాయణ, బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు సుంకర సాయిబాబా తదితరులు పాల్గొన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు అధిక సంఖ్యలో వెంట రాగా ఆనందరావుకు పలుచోట్ల హారతులు ఇచ్చి బ్రహ్మరథం పట్టారు. టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు.

ఉప్పలగుప్తం: అమలాపురం అసెంబ్లీ కూటమి అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు సతీమణి అరుణకుమారి గొల్లవిల్లిలో ఇంటింటికీ వెళ్లి మహిళలను కలిసి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు అరిగెల నానాజీ అధ్యక్షతన గ్రామ కమిటీ అధ్యక్షుడు చీకట్ల ఏసు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధికారి జయలక్ష్మి, గెల్లా అరుణకుమారి, అయితాబత్తుల లక్ష్మి, పేరూరి విజయ, అడ బాల సత్యనారాయణ, గొలకోటి చిన్నా, మద్దింశెట్టి సీతారామస్వామి, పెమ్మిరెడ్డి సత్యనారాయణ, సలాది శ్రీనివాసరావు, వంగలపూడి నరసింహమూర్తి, చిక్కం సుధ, చిక్కం కాసు, చిక్కం సూర్యమోహన్, కడలి శ్రీనివాసరావు, జిన్నూరి శ్రీను, పేరాబత్తుల చిన్న తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం రూరల్: పేరూరు గ్రామానికి చెందిన పలువురు అమలాపురం అసెంబ్లీ కూటమి అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు సమక్షంలో టీడీపీలో చేరారు. రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు ఆధ్వర్యంలో అరవ గౌతమీ వెంకట పూర్ణచంద్రరావు (చంటి), దొమ్మేటి రాధాకృష్ణ, పొట్టుపోతు అబ్బు, అరవ నారాయణ, సంగాని మహంకాళి, చింతా రాకేష్ టీడీపీలో చేరగా వారందరికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.



ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లిలో సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తున్న అమలాపురం అసెంబ్లీ కూటమి అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు భార్య అరుణకుమారి

జిల్లాలో 517 మంది సూక్ష్మ పరిశీలకుల నియామకం



ఎన్నికల పరిశీలకుడు పరదీప్‌కుమార్‌తో కలెక్టర్ హిమాన్షు శుక్లా

అమలాపురం టౌన్, ఏప్రిల్ 30: సూక్ష్మ పరిశీలకుల సమక్షంలో పోలింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. జిల్లాలో 517 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించామన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్ ప్రక్రియను సాధారణ ఎన్నికల పరిశీలకుడు పరదీప్‌కుమార్ సమక్షంలో కలెక్టర్ నిర్వహించారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సూక్ష్మ పరిశీలకులను కేటాయిం చారు. ఓఎన్జీసీ, గెయిల్, పోస్టల్, ఎల్ఐసీ, బ్యాంకు ఉద్యోగులను సూక్ష్మ పరిశీలకులుగా నియమించి సమస్యాత్మక, అతిసమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో నియమిస్తామన్నారు. రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈ తరహా పోలింగ్ కేంద్రాలు 47 ఉండగా ముమ్మిడివరంలో 56, అమలాపురం 84, రాజోలులో 68, పి.గన్నవరంలో 52, కొత్తపేట 100, మండపేట అసెంబ్లీ నియోజకవర్గంలో 60 పోలింగ్ కేంద్రాల్లో సూక్ష్మ పరిశీలకులను నియమించామన్నారు. వీరికి అదనంగా మరో 10శాతం మంది సూక్ష్మ పరిశీలకులను రిజర్వులో ఉంచామన్నారు. కేంద్రాల్లో పోలింగ్ సరళిని నిశితంగా పరిశీలన చేస్తూ నిష్పక్షపాతంగా నివేదికలు సమర్పించాలని వారికి సూచించారు. కార్యక్రమంలో డీఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ పరిపాలనాధికారి సీహెచ్ వీరాంజనేయప్రసాద్, సెక్షన్ సూపరింటెండెంట్లు పి.సుబ్రహ్మణ్యం, టి.వైద్యనాథశర్మ పాల్గొన్నారు.

పోలింగ్‌లో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకుడు పరదీప్‌కుమార్ పేర్కొన్నారు. ఓఎన్జీసీ, గెయిల్, ఎల్ఐసీ సంస్థల్లో పనిచేస్తున్న వారిని సూక్ష్మ పరిశీలకులుగా నియమించి కలెక్టరేట్‌లోని గోదావరి భవన్‌లో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ సూక్ష్మ పరిశీలకులు పోలింగ్ విధానాన్ని పరిశీలిస్తూ ఎటువంటి తప్పిదాలు, ఉల్లంఘనలు జరిగినా ఎన్నికల అధికారులు, పరిశీలకుల దృష్టికి వెంటనే తీసుకురావాలన్నారు. పోలింగ్‌కు 90 నిమిషాల ముందు మాక్‌పోలింగ్ నిర్వహించాలన్నారు. పోటీలో ఉన్న ఒక్కో అభ్యర్థికి ఒక పోలింగ్ ఏజెంట్ మాత్రమే ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఏ సమయంలోనూ అనధికార వ్యక్తులు పోలింగ్ స్టేషన్‌లోపల లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ తీసుకున్నవారు ప్రత్యక్ష ఓటింగ్‌లో వ్యక్తిగతంగా మళ్లీ ఓటువేయకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శిక్షణలో డీఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, నోడల్ అధికారి వి.శివశంకరప్రసాద్, మాస్టర్ ట్రైనీలు సాయిరామ్, కవిత పాల్గొన్నారు.

జగన్ పాలనలో ఇబ్బందుల్లో రైతులు, పేదలు

అల్లవరం, ఏప్రిల్30: జగన్ రైతులు, పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, నవరత్నాల పేరిట నవమోసాలు చేశారని తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, వేగిరాజు ప్రవీణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అధికారి జయవెంకటలక్ష్మి, మాకిరెడ్డి పూర్ణిమ ధ్వజమెత్తారు. గుండెపూడిలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ మేనిఫెస్టో దారుణంగా ఉందన్నారు. పోతుల నాగలక్ష్మి, పేరూరి విజయలక్ష్మి, గెల్లా మీనాకుమారి, అప్పారి సుశీల, మట్టపర్తి భారతి పాల్గొన్నారు.

- కూటమి అభ్యర్థి వేగుళ్ల జోగేశ్వరరావు
- మండపేటలో చేనేతలతో ఆత్మీయ సమావేశం
- చేనేత కుటుంబాలను ఆదుకుంటాం

మేనిఫెస్టో పథకాలకు అపూర్వ స్పందన: బండారు




ఆలమూరు: ప్రచారంలో బండారు సత్యానందరావుకు హారతి ఇస్తున్న మహిళ, ప్రచారంలో వృద్ధురాలిని పలకరిస్తున్న బండారు



ఆత్రేయపురం: నార్కెడిమిల్లిలో వైసీపీ నుంచి టీడీపీలో చేరిన వారితో కూటమి అభ్యర్థి బండారు

ఆలమూరు, ఏప్రిల్30: కొత్తపేట అసెంబ్లీ కూటమి అభ్యర్థి బండారు సత్యానందరావు ప్రచారానికి ఆలమూరు మండలంలో అపూర్వ ఆదరణ లభిస్తోంది. మండుటెండను సైతం లెక్కచేయకుండా మంగళవారం ఆయన నవాబుపేట, పెనికేరు, కలవచర్ల, ఆలమూరు, చింతలూరు, సూర్యారావుపేట, పెదపళ్ల, పినపళ్ల, సంధిపూడి గ్రామాల్లో ప్రచారం చేశారు. మహిళలు బండారుపై పూలవర్షం కురిపించి హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ కూటమి మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలు పేదల జీవితాల్లో వెలుగు నింపేలా వున్నట్టు భావించి ప్రజలు ఆదరిస్తున్నారు. రాష్ట్రంలో సంపద సృష్టించగల సమర్థుడు చంద్రబాబే అన్నారు. నియోజకవర్గంలోని సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తారన్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానేమహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, ప్రతి రైతుకు ఏడాది రూ.20వేలు,ప్రతి మహిళకు నెలకు రూ.1500, 50ఏళ్లు దాటిని బీసీలకు నెలకు రూ.4వేలు పింఛన్ అందిస్తామన్నారు. అవినీతి, అరాచక, దోపిడీ వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు యువత నడుంబిగించాలని కొత్తపేట నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి బండారు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. యువత చైతన్యవంతంగా ఆలోచించి రాష్ట్రాన్ని రక్షించుకోవాలని ఆయన కోరారు. ప్రచారంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, అధికసంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వైసీపీని వీడి టీడీపీలోకి...

ఆత్రేయపురం, ఏప్రిల్ 30: నార్కెడిమిల్లిలో 30కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. వారికి కొత్తపేట అసెంబ్లీ కూటమి అభ్యర్థి బండారు సత్యానందరావు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో జనసేన కొత్తపేట నియోజకవర్గ ఇన్‌చార్జి బండారు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మద్దింశెట్టి వీర వెంకట సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షుడు తూము గణేష్ తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా 'జొన్నపల్లి'

ఆలమూరు, ఏప్రిల్ 30: ఆలమూరు బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నిక మంగళవారం ప్రశాంతంగా జరిగింది. ఈపదవి కోసం జొన్నపల్లి సత్యనారాయణ, కప్పల సునీల్‌కుమార్, కేవీవీ సాయిరాం పోటీపడ్డారు. జొన్నపల్లి సత్యనారాయణ 11ఓట్ల మెజార్టీతో గెలుపొందినట్టు రిట్నరింగ్ అధికారి బిందుమాధవరావు ప్రకటించారు. ఉపాధ్యక్షునిగా వేమగిరి నరసింహమూర్తి, కార్యదర్శిగా చల్లా సతీష్, సంయుక్త కార్యదర్శిగా జి.రాజశేఖర్, కోశాధికారిగా టీవీ ప్రసన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడితో పాటు నూతన కార్యవర్గాన్ని పలువురు న్యాయవాదులు అభినందించారు.

చేనేత రంగానికి పూర్వవైభవం తీసుకువస్తాం

మండపేట, ఏప్రిల్ 30: వైసీపీ ఐదేళ్ల పాలనలో చేనేత రంగాన్ని నిర్వీర్యం చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేనని మండపేట నియోజకవర్గ కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం రాగానే చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకువస్తామని, వైసీపీ ప్రభుత్వం రద్దుచేసిన పథకాలు అమలు చేస్తామన్నారు. స్థానిక సీతారామ కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం నియోజకవర్గస్థాయి చేనేత కుటుంబాలతో ఆత్మీయ సమావేశం చేనేత సంఘ జిల్లా నాయకుడు కొండా జగదీష్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే వేగుళ్ల, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి వేగుళ్ల లీలాకృష్ణ, బీజేపీ నేతలు కోనా సత్యనారాయణ, సాయిరాం, చేనేత సంఘ నాయకులు హాజరయ్యారు. సమావేశంలో వేగుళ్ల మాట్లాడుతూ చేనేత రంగంపై వ్యాట్, జీఎస్టీని కూటమి ప్రభుత్వం రద్దు చేస్తుందన్నారు. చేనేత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. రాష్ట్రంలో చేనేత కుటుంబాల బతుకులు మారాలంటే కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమన్నారు. జనసేన ఇన్‌చార్జి వేగుళ్ల లీలాకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాగానే చేనేతకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. వేగుళ్ల కూటమి నేతలను చేనేత సంఘీయులు సత్కరించారు.చేనేత సంఘ నాయకుడు కొండా జగదీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న చేనేత కార్మికులకు నియోజకవర్గస్థాయిలో కమ్యూనిటీహాల్స్ నిర్మించాలని కోరారు. సమావేశంలో చేనేత సంఘ నాయకులు చల్లా రామలింగం, పెరిశెట్టి లాలయ్య, చల్లా గోపాలం, కాదా ఏడుకొండలు, వాసా రవికిరణ్. కాశిన కాశీవిశ్వనాథం, మెడింటి సూర్యప్రకాశం, వేదుళ్ల గణపతి, కొమ్మన సుబ్రహ్మణ్యం, నానాజీ సత్యనారాయణ రమేష్, బండి గోవిందు, ఉంగరాల రాంబాబు, టీఎస్టీయూసీ రాష్ట్ర అధికార ప్రతినిధి వాదా ప్రసాదరావు, తిప్పాని శ్రీను, సంఘీయులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తా





ద్రాక్షారామ: వెంకటాయపాలెంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న కూటమి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్, చర్చిలో మాట్లాడుతున్న సుభాష్, వేగాయమ్మపేటలో వృద్ధురాలి సమస్య వింటున్న సుభాష్




టీడీపీలో చేరిన వెల్ల గ్రామస్థులు, రామచంద్రపురంలో సుభాష్ భార్య లక్ష్మీ సునీత ఎన్నికల ప్రచారం

ద్రాక్షారామ, ఏప్రిల్ 30: నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కూటమి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ కోరారు. మంగళవారం వేగాయమ్మపేట, పెయ్యలపేట, వెంకటాయపాలెం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. వేగాయమ్మపేటరామాలయంలో పూజలు నిర్వహించారు. చర్చిలో క్రైస్తవుల ప్రార్థనలో పాల్గొన్నారు. టీడీపీ స్టార్ క్యాంపెయినర్ నులుకుర్తి వెంకటేశ్వరరావుతో కలిసి ప్రచారం నిర్వహించారు. పెయ్యలపేటలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు అక్కల రిష్యంత్‌రాయ్, దొంగల శ్రీధర్, అధికసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. వెంకటాయపాలెం శివారు వీరేశగుళ్లకాలనీ, వల్లువారిపేట, వెంకటాయపాలెం గ్రామాల్లో నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ కణితి వెంకటేశ్వరి, గంధం ఉమాశంకర్, పెద్దిరెడ్డి దొరబాబు, టేకుమూడి శ్రీను, సూదంశెట్టి గంగాధర్, యర్రంశెట్టి భీమశంకరం పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వెల్ల గ్రామస్థులు: వెల్ల గ్రామానికి చెందిన 200మంది కూటమి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్, రేవు శ్రీను, ఏఎంసీ మాజీ చైర్మన్ కొమరిన వీర్రాజు సమక్షంలో సోమవారం రాత్రి టీడీపీలో చేరారు. వారికి సుభాష్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో దేవస్థానం మాజీ చైర్మన్ అన్నం జానకిరామయ్య మార్కెట్ యార్డు మాజీ డైరెక్టరు పిండి సురేష్, అన్నం మాచర్రావు, మేడిశెట్టి వెంకట సత్యం, గంటిరాము, మర్రెడ్డి శ్రీను, పెద్దిరెడ్డి శ్రీను, ఆకుల రాంబాబు, అన్నం వెంకటేశ్వరరావు, గెద్దం దొరయ్య, మంగరాజు, అన్నం సూర్యబాస్కరరావు తదితరులు ఉన్నారు.

లక్ష్మీసునీత ప్రచారం: రామచంద్రపురంలోని 22,26వ వార్డుల్లో కూటమిఅభ్యర్థి సుభాష్ సతీమణి లక్ష్మీసునీత ప్రచారం చేశారు. ప్రజలకు సూపర్‌సిక్స్ పథకాల కరపత్రాలు అందించారు. మహిళల అభ్యున్నతి టీడీపీతోనే సాధ్యమన్నార. సైకిల్‌గుర్తుపై ఓటువేసి తన భర్తను గెలిపించాలని కోరారు.

అభివృద్ధి, సంక్షేమమే కూటమి లక్ష్యం: ఎమ్మెల్యే వేగుళ్ల





కపిలేశ్వరపురం మండలం నల్లూరు, వెదురుమూడి, కాలేరు, టేకి గ్రామాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి వేగుళ్ల జోగేశ్వరరావు ఎన్నికల ప్రచార దృశ్యాలు




మండపేట పట్టణంలో కూటమి అభ్యర్థి వేగుళ్ల జోగేశ్వరరావు గెలుపు కోసం వేగుళ్ల కుమార్తెలు, కుటుంబ సభ్యుల ఎన్నికల ప్రచారం

కపిలేశ్వరపురం, ఏప్రిల్ 30: రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ముందుకు సాగుతుందని మండపేట నియోజకవర్గకూటమి అభ్యర్థి ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. మంగళవారం జనసేన మండపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ వేగుళ్ల లీలాకృష్ణతో కలిసి ఆయన నల్లూరు, వెదురుమూడి, కాలేరు, టేకిగ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ప్రజలు వారికి పూలమాలలతో స్వాగతం పలికారు. మహిళలు హారతులిచ్చి ఆశీర్వదించారు. ఎండవేడిమిని సైతం లెక్కచేయకుండా ఎమ్మెల్యే వేగుళ్ల, లీలాకృష్ణ వెంట యువత బైక్ ర్యాలీతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం అప్పులఊబిలో కూరుకుపోయిందని, జగన్ అవినీతి పాలనకు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్ర సచివాలయాన్ని తాకట్టుపెట్టినట్లు ప్రజల ఆస్తులను కూడా తాకట్టుపెట్టుకుని సీఎం జగన్ ఆస్తులు కూడబెట్టుకోవాలన్న ఆలోచనతో ఉన్నారన్నారు. అవినీతి, అక్రమాలు, దోపిడీలతో ఐదేళ్ల వైసీపీ పాలన సాగిందేతప్ప ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికా రంలో రాగానేమహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, ప్రతి రైతుకు ఏడాది రూ.20వేలు,ప్రతి మహిళకు నెలకు రూ.1500, 50ఏళ్లుదాటిని బీసీలకునెలకు రూ.4వేలు పింఛన్ అంది స్తామన్నారు. కూటమి ప్రభుత్వంలో చేయబోయే అభివృద్ధిని ప్రజలకు వివరించారు.నన్ను మూడు పర్యాయాలు గెలిపించిన ప్రజలకు తాను రుణపడి ఉంటానని, నాల్గవసారి గెలిపించి ప్రజలకు సేవచేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. గ్రామాల్లోని పలు ఆలయాల్లో స్వామివార్లను దర్శించుకుని పూజలు చేశారు. ఈనెల13న జరిగే ఎన్నికల్లో అమలాపురం పార్లమెంట్ కూటమి అభ్యర్థిగా గంటి హరీష్ మాధుర్‌ను, మండపేట అసెంబ్లీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు.ఆయా గ్రామాల టీడీపీ అధ్యక్షులు నరాల వీర్రాఘవులు, బోణం శ్రీనివాస్(నానిబాబు), ముత్యాల వీరవెంకట సత్యనారాయణ, మేడిశెట్టి వెంకటరమణ, మండల టీడీపీ అధ్యక్షుడు ముత్యాల వెంకట్రావు, రెడ్డి ప్రసాద్, పుత్సల శ్రీనివాస్, కొపిశెట్టి వాసు, మత్తాల మధుసూధనరావు, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామస్తులు పాల్గొన్నారు.

వేగుళ్ల గెలుపు కోసం కుమార్తెల ప్రచారం

మండపేట, ఏప్రిల్ 30: మండపేట కూటమి అభ్యర్థి వేగుళ్ల జోగేశ్వరరావు గెలుపు కోసం వేగుళ్ల కుమార్తెలు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. కుటుంబసభ్యులతో కలిసి వేగుళ్ల కుమార్తెలు మణిమంజరి, సాయిసుమన మంగళవారం పట్టణంలోని 2,3,16,18వార్డుల్లో మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. మే13న జరిగే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు వేగుళ్ల జోగేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి హరీష్‌మాదుర్‌లను గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు వివరించారు. వారి వెంట మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ గడి సత్యవతి, మున్సిపల్ కౌన్సిలర్లు కాళ్లకూరి స్వరాజ్యభవాని, శిరంగ జ్యోతి, చింతలపూడి దుర్గ, గుండు రామతులసి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిక

కొత్తపేట, ఏప్రిల్ 30: కొత్తపేట శ్రీనివాసపేటకు చెందిన దళిత యువకులు మంగళవారం వాడపాలెంలో టీడీపీలో చేరారు. వారికి కొత్తపేట అసెంబ్లీ కూటమి అభ్యర్థి బండారు సత్యానందరావు టీడీపీ కండవాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు కంఠంశెట్టి శ్రీనివాస్, వాసంశెట్టి సత్యనారాయణ, చోడపనీడి భాస్కరరావు పాల్గొన్నారు.

బండారు విజయం కోరుతూ బీజేపీ ప్రచారం

కూటమి అభ్యర్థి బండారు సత్యానందరావును గెలిపించాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలూరి సత్యానందం ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆర్యవైశ్యులు, బ్రాహ్మణులను కలిసి బండారుకు మద్దతు ఇవ్వాలని కోరారు. బీజేపీ నాయకులు గొలకోటి వెంకటేశ్వరరావు, పాలూరి జయప్రకాష్‌నారాయణ, నల్లా వరప్రసాద్, ఇళ్ల పల్లంశెట్టి, టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు నూకల వీరన్న పాల్గొన్నారు.

టీడీపీ వెన్నుముక బీసీలే..



రాజోలు, ఏప్రిల్ 30: టీడీపీకి బీసీలు వెన్నుముక అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. శివకోటిలో టీడీపీ మండల అధ్యక్షుడు గుబ్బల శ్రీనివాస్ అధ్యక్షతన బీసీ ఆత్మీయ సదస్సులో ఆయన మాట్లాడారు. ఉమ్మడి మేనిఫెస్టోలో 50ఏళ్లకే బీసీలకు పింఛన్ రూ.4వేలు అందజేస్తారన్నారు. టీడీపీ హయాంలోనే బీసీలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. రాజోలు కూటమి అభ్యర్థి దేవవరప్రసాద్ మాట్లాడుతూ బీసీలు ఎల్లప్పుడు టీడీపీకి అండగా ఉన్నారన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి, కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎమ్మెల్సీ రుద్రరాజు పద్మరాజు, మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీవేమా, ఎంపీపీ కేతా శ్రీను, మానుకొండ దుర్గాప్రసాద్, మెరుగుమువ్వల సత్యవరప్రసాద్, గుబ్బల ఫణికుమార్, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్, మాజీ ఎంపీపీ అనసూరి సునీత, మాజీ సర్పంచ్ అనసూరి పురుషోత్తం, బర్రే శ్రీనివాస్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఉద్యోగి మృతి

యానాం, ఏప్రిల్ 30: యానాం దరియాలతిప్పకు చెందిన ప్రభుత్వ ఉద్యోగి గెడ్డం పెదబాలయోగి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మూడు నెలల క్రితం దరియాలతిప్పలో రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదంలో పరిపాలనాధికారి కార్యాలయంలో అసిస్టెంట్‌గా పనిచేస్తున్న బాలయోగి కాలుకి తీవ్ర గాయమైంది. కొన్ని నెలలుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతు సోమవారం రాత్రి మృతి చెందాడు. బాలయోగి మృతదేహానికి ఉద్యోగులు నివాళులర్పించారు. అతడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

లాడ్జిపై పోలీసుల దాడి

ముగ్గురు విటులు, లాడ్జి యజమాని అరెస్టు

ద్రాక్షారామ, ఏప్రిల్30: చోడవరంజంక్షన్‌లో ఒక లాడ్జిపై మంగళవారం రామచంద్రపురం ఎస్ఐ సురేష్‌బాబు, సిబ్బంది దాడిచేశారు. చీకురుమిల్లి మహాలక్ష్మీ ప్రసాద్, నందిక శివశంకర ప్రసాద్, తెనాలి శివదుర్గ, ముత్యాల సాయివెంకట్‌లను అరెస్టుచేసి కోర్టులో హాజరుపర్చినట్టు సీఐ దొరరాజు తెలిపారు. బాధిత మహిళలకు కౌన్సిలింగ్ నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు సీఐ తెలిపారు.

మృతదేహం లభ్యం

కాట్రేనికోన,ఏప్రిల్30: ఈనెల29న కుండలేశ్వరం స్నానాల రేవులో గల్లంతయిన కాకినాడకు చెందిన రుత్తాల కృష్ణ మృతదేహం మంగళవారం రేవు సమీపంలోనే లభ్యమైనట్టు పోలీసులు తెలిపారు. స్నానానికి దిగి ప్రమాదవశాత్తూ కృష్ణ గోదావరిలో గల్లంతైన సంగతి తెలిసిందే.

కూటమి మేనిఫెస్టోలో మహిళలకే పెద్దపీట

ఉప్పలగుప్తం, ఏప్రిల్30: కూటమిఎన్నికలమేనిఫెస్టోలో మహిళలకు పెద్దపీట వేశారని తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి అన్నారు. భీమనపల్లిలో మంగళవారం ఎంపీటీసీ దేశంశెట్టి నాగరత్నకుమారి అధ్యక్షతన జరిగిన మహిళా సమావేశంలో ఆమె ప్రసంగించారు. అధికారి జయలక్ష్మి, మాకిరెడ్డి పూర్ణిమ, గెల్లా మీనాకుమారి, చిక్కం సుధ, ఆకేటి అనంతలక్ష్మి పాల్గొన్నారు.

గోదావరిలో దూకిన విద్యార్థిని.. రక్షించిన మత్స్యకారులు

మామిడికుదురు, ఏప్రిల్30: పెదపట్నం గ్రామానికి చెందిన బీ.టెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని బోడసకుర్రు వంతెనపైనుంచి మంగళవారం నదిలోకి దూకింది. మత్స్యకారులు ఆమెను రక్షించి ఒడ్డుకు చేర్చారు. ఆమెను రాజోలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

గ్రామాల్లో దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరిస్తా




పి.గన్నవరం శివారు భవానికాలనీలో గిడ్డి సత్యనారాయణకు గాజుగ్లాసు అందిస్తున్న మహిళలు, ప్రచారంలో మేనిఫెస్టో గురించి వివరిస్తున్న గిడ్డి



పి.గన్నవరం శివారు డి.ఎస్.పాలెంలో ఎన్నికల ప్రచారంలో అభ్యర్థి గిడ్డి సత్యనారాయణను సన్మానించిన స్థానికులు, మహిళలు

పి.గన్నవరం, ఏప్రిల్ 30: నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలతో పాటు గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేస్తానని పి.గన్నవరం కూటమి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ అన్నారు. పి.గన్నవరం, వై.వి.పాలెం గ్రామపంచాయతీల పరిధిలోని గ్రామాల్లో మంగళవారం ఆయన కూటమి నేతలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్డీయే కూటమి విడుదల చేసిన మేనిఫెస్టోలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా రూపొందించారన్నారు. అనంతరం టీడీపీ నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు నామన రాంబాబు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్‌బాబు, బీజేపీ సీనియర్ నాయకులు చెరుకూరి గోపాలకృష్ణ, ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మీ, స్థానిక సర్పంచ్‌లు బొండాడ నాగమణి, యర్రంశెట్టి త్రివేణి, ఎంపీటీసీలు పులపర్తి చినవెంకటలక్ష్మి, యర్రాప్రగడ స్వర్ణలత, పార్టీల మండల అధ్యక్షులు తోలేటి సత్తిబాబు, సాధనాల శ్రీవెంకటసత్యనారాయణ, యర్రంశెట్టి సాయిబాబు, గ్రామశాఖల అధ్యక్షులతో కలిసి ఆయన డి.ఎస్.పాలెం, పి.గన్నవరంమెయిన్, తాటికాయలవారిపాలెం, పితానివారిపాలెం, కత్తులవారిపేట, వైవిపాలెం, అంబటివారిపాలెం, బొడపాటి వారిపాలెం, కొక్కిరివారిపేట తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా అభ్యర్థి గిడ్డి సత్యనారాయణకు మహిళలు హారతులు పట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేలు, ప్రతి మహిళకు నెలకురూ.1500 అందిస్తామన్నారు. ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సంసాని పెద్దిరాజు, శిరిగినీడి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి కుమార్, చొల్లంగి సత్యనారాయణమూర్తి, అడబాల తాతకాపు, శేరు శ్రీనుబాబు, పెచ్చెటి ఈశ్వర్, అడపా సత్తిబాబు, మేడిద సాయిబాబు, కర్రి వెంకటరత్నం, గుత్తుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో బుచ్చిబాబుకు అపూర్వ ఆదరణ






ఐ.పోలవరం: కేశనకుర్రులో బుచ్చిబాబుపై పూలవర్షం, ప్రచారంలో ఓటర్లకు బుచ్చిబాబు అభివాదం, ప్రచారంలో వృద్ధుడిని పలకరిస్తున్న బుచ్చిబాబు, మామ బుచ్చిబాబుతో అల్లుళ్ల ఎన్నికల ప్రచారం




బుచ్చిబాబుకు కుంకుమ దిద్దుతున్న మహిళ, ఎంపీ అభ్యర్థి హరీష్‌మాధుర్‌తో కలిసి బుచ్చిబాబు ఎన్నికల ప్రచారం

ఐ.పోలవరం, ఏప్రిల్ 30: ముమ్మిడివరం అసెంబ్లీ కూటమి అభ్యర్థి దాట్ల బుచ్చిబాబుకు నియోజకవర్గంలో ఏప్రాంతానికి వెళ్లినా అపూర్వ ఆదరణ లభిస్తోంది. మహిళలు హారతులిచ్చి స్వాగతం పలుకుతూ పూలవర్షం కురిపిస్తున్నారు. మంగళవారం కేశనకుర్రు, తిళ్ళకుప్ప గ్రామాల్లో బుచ్చిబాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనతో పాటు అమలాపురం పార్లమెంటు కూటమి అభ్యర్థి గంటి హరీష్‌మాధుర్ ప్రచారంలో పాల్గొన్నారు. టీడీపీ, జనసేన యువత ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొనడంతో అభ్యర్థులు ఎండ వేడిమిని సైతం లెక్కచేయకుండా ప్రచారంలో వేగం పెంచారు. ఓటర్లను కలుసుకుని రాష్ట్రఉజ్వల భవిష్యత్తుకు కూటమిని గెలిపించాలని కోరారు. కేశనకుర్రు పంచాయతీపరిధి జాంబవానిపేట నుంచి ప్రారంభమైన ప్రచారం పేర్రాజుచెరువు, పెదపేట, రత్నాలమెరక, చాకిరేవు చెరువు, అక్కవానిచెరువు, పెమ్మిరెడ్డిపాలెం, పుగాకులలంక, కన్నపులంక, జైబుద్ధనగర్, అల్లూరివారిచెరువు, తిళ్ళకుప్ప పంచాయతీ తిళ్ళకుప్ప, శ్రీరంగరాజుపురం, మొల్లిచెరువు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం కొనసాగింది. కేశనకుర్రుపాలెంలో శ్రీకృష్ణుని ఆలయం, శివాలయాల్లో పూజలు నిర్వహించారు. మధ్యమధ్య క్రీస్తు ప్రార్థనా మందిరాల్లో బోధకుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. పలు ప్రాంతాల్లో బుచ్చిబాబు మాట్లాడుతూ పరిపాలనలో అపార అనుభవం ఉన్న చంద్రబాబు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్‌రెడ్డిని ఇంటికి సాగనంపేందుకు జనం సిద్ధంగా ఉన్నారన్నారు. జగన్ రాష్ట్రాన్ని అవినీతికి ఆలవాలంగా చేశారని ఆరోపించారు. యువత భవిష్యత్ కోసం చంద్రబాబు సారథ్యంలో కూటమి అధికారంలోకి రావలసిన ఆవశ్యకత ఉందన్నారు. జగన్ పాలనలో పేద, మధ్యతరగతి ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. నిత్యావసరాల ధరలు పెరిగి ప్రజలు నానా ఇక్కట్లు అనుభవిస్తున్నారని అన్నారు. కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వస్తే మళ్లీ రాష్ట్రానికి పూర్వ వైభవం వస్తుందన్నారు. జగన్ పాలనలో రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నాశనమయ్యాయన్నారు. మహిళల కోసం గతంలో చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళలను ఒక మహాశక్తిగా రూపొందించారన్నారు. ఈఎన్నికల్లో మహిళలు కూటమిని ఆశీర్వదిస్తే ఎంతో ప్రయోజనం ఉంటుందని వివరించారు. 2014లోఎమ్మెల్యేగా గెలిపిస్తే రూ.1800 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానన్నారు. ప్రజలకు మంచిచేసే నాయకుడిని ఎన్నుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో యానాంఎమ్మెల్యే గొల్లపల్లి అశోక్, మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, గుత్తుల సాయి, ఇందుకూరి శ్రీనివాసరాజు, ముదునూరి లింగమూర్తిరాజు, కడియం తమ్మయ్య, సలాది శేషారావు, చోడిశెట్టి బ్రహ్మానందం, సాగిరాజు సూరిబాబురాజు, కాకర్లపూడి రాజేష్, గాదిరాజు రామకృష్ణంరాజు, చిలువూరి సుబ్బరాజు, పొత్తూరి సత్తిబాబురాజు, జంపన వాసురాజు, సాకా సీతాదేవి, దాసరి జగదీశ్వరి, బీర సత్యకుమారి, చెల్లి అశోక్, రాయపురెడ్డి రాజా, జనసేన నాయకులు మద్దింశెట్టి పురుషోత్తం, దూడల స్వామి, రాయపురెడ్డి బాబి, మల్లిపూడి రాజా పాల్గొన్నారు.